RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 156 ISSUE NO : 156 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | గురువారం,డిసెంబర్,11,2025 Thursday,December,11,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-




## అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

### - గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,తెలంగాణ దిశ : హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం ప్రారంభించిన గూగుల్.. నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు.

## 'మీ డబ్బు.. మీ హక్కు'



### - అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి
### - ప్రధాని మోడీ మరోమారు పిలుపు

న్యూఢిల్లీ, : అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు..

మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు.



## ఫ్రస్టేషన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

### - అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..
### - మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్,తెలంగాణ దిశ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు.



## సాధారణ ఎన్నికలను మించి స్థానిక ఎన్నికల ప్రచారం

### - హామీలను గుప్పిస్తూ...సొంత ఎజెండాలతో కరపత్రాలు
### - తొలవిడతలో రాత్రివేళ్లలోనూ ఓట్లు అభ్యర్థన

ఆదిలాబాద్,తెలంగాణ దిశ :గ్రామా ల్లో పంచాయతీ ఎన్నికలు సాధారణ ఎన్నిక లను తలపిస్తున్నాయి. పంచా యతీ ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థు లు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తు న్నారు. మంగళవారంతో తొలివిడత ఎన్నికల ప్రచారం ముగిసింది. గురు వారం ఉదయం తొలివిడత ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రారంభంకానుంది. తొలి విడత కింద 6 మండలాల పరిధి లో 166 గ్రామ పంచాయతీలు, 13 90 వార్డు మెంబర్ స్థానాలకు గురు వారం ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అభ్యర్థులు ఓటర్ల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సొంతంగా మేనిఫెస్టోలను రూపొంది స్తూ.. ప్రచారం చేపట్టడం విశేషం. ఒప్పంద పత్రాలు, బాండ్ పేపర్లను రాసి ఇస్తున్న వైనం గతంలో ఎప్పుడూ లేదు. వివిధ రకాల ప్రలోభాలతో ఓట ర్లకు ఎర వేస్తున్నారు. ప్రశాంతంగా ముగిసిన తొలివిడత ఎన్నికల ప్రచా రం ముగియడంతో రాత్రి వేళల్లో నేరు గా కలుసుకుని ఓటును అభ్యర్థించా రు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు అభ్యర్థులు దేనికైనా తగ్గేదే లేదంటున్నారు. అప్పులు చేసి మరీ ఎన్నికల్లో నెగ్గేందుకు సిద్ధమవు తున్నారు. తొలివిడత ఎన్నికలు జరగే గ్రామాల్లో అభ్యర్థులు చివరి ప్రయత్నా లు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసు కుంటున్న అభ్యర్థులు ప్రధాన పార్టీల మద్దతుతో గెలిచేందుకు ఎలాన్ చేస్తు న్నారు. మద్దతు ఇచ్చి గెలిపిస్తే ఊరిని బాగు చేస్తామని హామీలు గుప్పిస్తు న్నారు. అయితే గత పక్షం రోజులుగా సాగిన మొదటి విడత ఎన్నికల ప్రచా రం మంగళవారంతో ప్రశాంతంగా ముగిసింది. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, విద్యు త్ దీపాలు, పారిశుధ్యం, అసంపూర్తి గా ఉన్న ఆలయాలు, కుల సంఘ భవనాల నిర్మాణం పనులపై హామీా లు ఇస్తున్నారు. అలాగే తమను గెలిపిస్తే గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు.



## గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

### రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్న మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,తెలంగాణ దిశ :కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు. 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్.



## కలహాల కాపురం కాంగ్రెస్ ను ఎం చేస్తుందో..?

హైదరాబాద్,తెలంగాణ దిశ :కాంగ్రెస్‌లో కలహాలు కామన్. ఓ నేత అంటే మరో లీడర్‌కు పడదు. ఇంకో నాయకుడి ఎదుగుదలను మరొక నేత డైజెస్ట్ చేసుకోలేరు. ఇక పవర్‌లోకి వచ్చాక ఈ గొడవ ఇంకా ఎక్కువైంది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల వేళ.. ఇంటి పోరు హస్తం పార్టీకి హెడెక్‌గా మారిందట. మరీ ముఖ్యంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నల్గొండ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఆధిపత్య పోరు..సర్పంచ్ ఎన్నికల్లో పోటీనే మార్చేసిందట. ఏ ఊరికి వెళ్లినా కనీసం ఇద్దరు నేతలు కాంగ్రెస్ పార్టీ నుంచే పోటీ ఉండటంతో.. ఎక్కడ తమ పుట్టి మునుగుతుందేమోనని టెన్షన్ పడుతున్నారట హస్తం పార్టీ పెద్దలు.అధికార హస్తం పార్టీకి నల్గొండ జిల్లా కంచుకోట. 12 అసెంబ్లీ సీట్లు ఉంటే ఒక్క సూర్యాపేటలో మినహా మిగతా 11 సీట్లను తన ఖాతాలో వేసుకుంది కాంగ్రెస్ పార్టీ. జిల్లాలో కీలక పదవులన్నీ కాంగ్రెస్ నేతల చేతుల్లోనే ఉన్నాయి. చాలా ముఖ్యమైన పంచాయతీ ఎన్నికల్లోనే హస్తం పార్టీకి అసలు సమస్య వచ్చి పడిందట. ఇన్నాళ్లుగా లీడర్ల మధ్య నడిచిన కోల్డ్ వార్ కాస్త.. వర్గపోరుగా మారి..రచ్చకెక్కి ఇంటిపోరును రోడ్డున పడేస్తుందట. ఇప్పటికే పాత, కొత్తగా విడిపోయిన అధికార పార్టీ నేతలు పార్టీలో కుంపటి పెట్టారట.



## కేటీఆర్ పాస్.. ఫెయిలా..!

హైదరాబాద్,తెలంగాణ దిశ :తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయింది. సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై అందరూ విశ్లేషిస్తారు. కానీ ప్రతిపక్ష పనితీరును కూడా విశ్లేషించాలి. తెలంగాణలో బలమైన ప్రతిపక్షం ఉంది. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసే అంత బలం సాధించుకుంది. మరి రెండేళ్లలో తన బలాన్ని ఉపయోగించి కాంగ్రెస్ ను ఇరుకున పెట్టగలిగిందా.. ప్రజాదరణను పెంచుకునే ప్రయత్నం చేసిందా అంటే దిక్కులు చూడాల్సిందే. కేసీఆర్ పూర్తిగా రెండేళ్లుగా ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన బాధ్యతను కేటీఆర్ తీసుకున్నారు. కానీ రేవంత్ కు సీఎం పదవి ఎలా కొత్తగా అనిపిస్తుందో..

# అశాస్త్రీయంగా వార్డుల విభజన





## - బిజెపి ప్రగతి నగర్ శాఖ నిరసన

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10, (తెలంగాణ దిశ)** :ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిని పెంచుతూ 300 డివిజన్లుగా అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాలను విభజించి ఏర్పాటు చేస్తున్న జిహెచ్ఎంసి వార్డుల నిర్మాణం ఆశాస్త్రీయంగా ఉందని స్థానిక బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి అన్నారు. వార్డుల విభజన ప్రణాళిక తదితర అంశాల మీద చర్చించిన బిజెపి సీనియర్ నాయకులు వార్డుల వర్గీకరణ విస్తీర్ణం మిథిలా నగర్ ప్రగతి నగర్ కు అనుకూలంగా ఉంటుందని మొక్కలు చెక్కలుగా నిజాంపేట నుండి బాచుపల్లి నుండి కొంత ప్రాంతాన్ని ప్రగతి నగర్ పూర్తి విస్తీర్ణం కలిపి డివిజన్ గా చేయటాన్ని ప్రజల పక్షాన తీవ్రంగా వ్యతిరేకించారు. పునర్విభజన మీద ప్రజలు తీవ్ర అసంతృప్తి తెలియజేసి బిజెపిని ఆశ్రయించారని అన్నారు. ప్రగతి నగర్ గ్రామాన్ని నిజాంపేట్ కార్పొరేషన్ గా 2019లో ఏర్పాటు చేశారని, అయితే ఇప్పుడు జిహెచ్ఎంసి విస్తరణ ముక్కలు చక్కగా కలపటం వలన ప్రజలు నుండి తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. దీనిని పునః పరిశీలించాలని, ప్రస్తుత ప్రతిపాదన ప్రకారం కార్పొరేషన్ ను నాలుగు వార్డులుగానే విభజించారని, కానీ కనీసం ఆరు వార్డులు తగ్గకుండా ఏర్పాటు చేయాలని కోరారు. అత్యంత జనాభా నివాసం ఉండే ఈ ప్రాంతాన్ని జనాభా ప్రతిపాదికన మౌలిక వసతుల కల్పనకు అనుకూలంగా ఏర్పాటు చేయాలని, పరిపాలన సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి ప్రగతి నగర్ డివిజన్ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి, పార్లమెంట్ నాయకులు సుమన్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, జిల్లా ఓబీసీ కార్యదర్శి జక్కుల రవి యాదవ్, సీనియర్ నాయకులు మందపాటి శ్రీధర్ రెడ్డి, గజ్జుల సంతోష్, ఉపాధ్యక్షులు పులిగిల్ల శివకుమార్ గుప్తా, యాజలి విజయ్ కుమార్, వేణుమాధవ్, ఉమామహేశ్వరరావు, కిషోర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10, (తెలంగాణ దిశ)** :అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను జిల్లా మహిళ శిశు వికలాంగులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం తిమ్మాయిపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మ స్థైర్యంతో, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందచేసారు. అనంతరం డిఆర్ డిఓ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త, జిల్లా సంక్షేమ అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.




# డివిజన్ పేరు చక్రిపురం వద్దు.. కుషాయిగూడ కావాలి !





జిహెచ్ఎంసి పునర్విభజనలో చర్లపల్లి డివిజన్ ను భాగాలుగా విభజించి, ఒకదానికి చర్లపల్లి, మరొక దానికి చక్రిపురం అనే పేరు ఇవ్వడాన్ని కుషాయిగూడ వాసులు తీవ్రంగా వ్యతిరేకించారు. చక్రిపురం పేరును తొలగించి కుషాయిగూడ డివిజన్ గా మార్చాలని డిమాండ్ చేస్తూ కుషాయిగూడ సంక్షేమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో బస్టాప్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేరు మార్పు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, కుషాయిగూడ డివిజన్ గా పేరు మార్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని కాలనీ సంక్షేమ ప్రతినిధులు తెలిపారు. ఇదిలా ఉండగా కుషాయిగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న అనేక కాలనీలో నుంచి డివిజన్ పేరును కుషాయిగూడ డివిజన్ గా మార్చాలని ఆయా కాలనీ సంక్షేమ సంఘాలు కోరుతున్నాయి.

(కుషాయిగూడ, తెలంగాణ దిశ)

# నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పనులు వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10, (తెలంగాణ దిశ)** :జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ ఎఐ పిడి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమస్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి రోడ్డు విస్తరణలపై ఉన్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన కోర్టు కేసులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసు పూర్వపరాలు తెలుసుకొని, తీసుకోవలసిన చర్యలపై అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరణ, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10, (తెలంగాణ దిశ)** :న్యూఢిల్లీ కేంద్ర భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ కార్యాలయంలో బుధవారం లోకసభ సభ్యులు మల్లు రవి, ఈటెల రాజేందర్, హిబి ఈడెన్, కేరళ రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిస్టాస్ ఎంవోఎస్ భూపతిలతో పాటు మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్, కేంద్ర మంత్రి హెచ్ డి. కుమారస్వామిను కలిసి ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరించాలని, ఉద్యోగుల బకాయలు చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. అనంతరం కేంద్రమంత్రి హెచ్ డి. కుమారస్వామి సానుకూలంగా స్పందించి వచ్చే మూడు నెలల్లో దేశంలో ఉన్న ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరణ, ఉద్యోగుల బకాయిలు చెల్లింపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కమ్రాన్ రిజ్వి, జాయింట్ సెక్రటరీ ప్రేమ్ చాంద్ మౌర్య, డైరెక్టర్ నరేష్ కుమార్ బ్రెష్టస్, హైదరాబాద్ ఎచ్ఎంటి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. శ్రీశైలం, ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఏన్ చారీ, జాయింట్ సెక్రటరీ ఎ. శ్రీహరి, పింజోర్ ఎచ్ఎంటి సంజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ విశాల్ శర్మ, అజ్మీర్ ఎచ్ఎంటి ప్రెసిడెంట్ కైలాష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


# శివ సాయి నగర్ లో సిసి రోడ్లు నిర్మించాలి

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి

**కుషాయిగూడ, డిసెంబర్ 10, (తెలంగాణ దిశ)** :వర్షాలు, బాక్స్ డ్రైన్ నిర్మాణం కారణంగా పాడైన శివ సాయి నగర్ రోడ్ల స్థానంలో కొత్తగా సిసి రోడ్లు నిర్మించేలా చర్యలు చేపడతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ నిర్మాణం కారణంగా ట్రాఫిక్ ను కాలనీ గుండా మళ్లించడంతో విపరీతమైన వాహనాల తాకిడితో శివ సాయి నగర్ అంతర్గత రోడ్లు గుంతలు గుంతలుగా తయారయ్యాయని, వాటి స్థానంలో రోడ్లు నిర్మించాలని కోరుతూ బుధవారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్, శివ సాయి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నేపథ్యంలో ఆయా కాలనీలలో పాడైన రోడ్ల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ సంక్షేమ సంఘం, సిసిఎస్ ప్రతినిధులు బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, బత్తుల రాజిరెడ్డి, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, జై కృష్ణ, సంపత్, ప్రసాద్ రెడ్డి,సాయిబాబా, బాలాజీ నాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యలను నివారించాలి



విద్యార్థుల్లో పరీక్షల గురించి ఆందోళన ప్రారంభం అవుతుంది. ఒకవైపు సిలబస్ పూర్తి చేసే హడావిడిలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు వుంటారు. మరోవైపు వివిధ ప్రవేశ పరీక్షలకు నోటిఫికేషన్స్ విడుదల అవుతుంటాయి. ఇంకోవైపు వివిధ వివిధ కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు వసూలు చేసుకునే పనిలో బిజీ అవుతాయి. ర్యాంకులు, మార్కుల ఒత్తిడిలో విద్యార్థులు నలిగి పోతుంటారు. ఫలితంగా కొందరు తీవ్ర నిరాశతో తామెందుకూ పనికి రామనే భావనకు గురవుతారు. ప్రాణాలు తీసుకునేంత బలహీనులుగా మారతారు. ఇటీవల విద్యార్థుల ఆత్మహత్యల వార్తలను ఎక్కువగా వినాల్సి వస్తోంది. పిల్లల్లో నిరాశ, నిస్పృహ ధోరణులు కనిపిస్తే- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తం కావాలి. వారికి తగిన ధైర్యాన్నివ్వాలి.

మారుతున్న కాలానికి తగ్గట్లుగా పరుగులు తీయలేక కొందరు, ఆర్థిక,వ్యక్తిగత, మానసిక.. ఇలా ఎన్నెన్నో కారణాలతో తనువు చాలిస్తున్నారు. అయితే ఏదైనా బతికి సాధించుకోవాలని గానీ, ఆత్మహత్యతో ఏ ప్రయోజనం లేకపోగా, వారి మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి జీవితాలను కూడా అంధకారంలోకి నెడుతుంది. పరిశోధకుల అధ్యయనం ప్రకారం.. ఎవరైతే తాను ఇక బతకడం వృథా అని పదే పదే ఆత్మహత్య గురించి మాట్లాడతారో, తమకు తామే హాని చేసుకోవడానికి యత్నిస్తారో వారిలో ఆత్మహత్య ఆలోచనలు ఉంటాయి. అటువంటి వారు ఎక్కువగా ఒంటరితనాన్ని ఇష్టపడతారు. ప్రతి సందర్భంలోనూ చికాకుపడటం, ఇతరు లతో మాట్లాడకుండా ఏకాకిగా ఉండడం చేస్తుంటారు. తాము చేసే ప్రతి పనిలోనూ అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిద్రలేమితో బాధ పడతారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే ఆ వ్యక్తులకు భరోసా అవసరమని మానసిక వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న దాని ప్రకారం 15 %-% 19 సంవత్సరాల వయస్సు గల యువతలో మరణానికి నాలుగో ప్రధాన కారణం ఆత్మహత్య అని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 7 లక్షల మందికి పైగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇందులో 77 శాతం కేసులు తక్కువ, మధ్య ఆదాయ దేశాల నుంచి ఉంటున్నాయి. ఇటువంటి ఆత్మహత్యలను నియంత్రించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. విద్యార్థులకు భరోసాగా ఉండటానికి విద్యాలయాలలో మానసిక నిపుణుల నియమించాలి. డిమాండ్ ఉంటుంది. విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించి వాటిని నేర్చుకుంటారు. తీరా నేర్చుకున్నాక వాటితో ఉపాధి అవకాశాలు రాకుండా పోతాయి. వివిధ కోర్సులకి సమాన తల్లి తండ్రులు కొంత సమయం గడపాలి. వారి సమస్యలని వినాలి. మార్కులే ప్రామాణికంగా కాకుండా వారికి ఇతర విషయాల్లో కూడా శిక్షణ ఇవ్వాలి. తల్లిదండులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు ఉమ్మడిగా ఆత్మహత్యల నివారణకు కృషి చేయాలి.

# కన్నుల పండువగా

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ





చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీరామ్ ఫుడ్స్ లో శ్రీరామ్ బేకరీ, స్వీట్స్ అధినేత అధినేత కట్కూరి సుధా విజయకుమార్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండువగా జరిగింది. శ్రీ ధర్మశాస్త్ర భజన మండలి నిర్వాహకులు ఎంఎల్. ప్రసాద్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తి గీతాలు ఆలపించారు. చర్లపల్లి లోని శ్రీరామ్ ఫుడ్స్ ప్రాంగణం అయ్యప్ప భక్తిగీతాలతో మార్మోగింది. స్వామియే శరణం అయ్యప్ప..., స్వా మియే శరణం అయ్యప్ప అంటూ నినదించారు. వేద పండితులు వీరేశం శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బండే గౌడ్, నాదం, విజయ్ కుమార్, కె. యాదిరెడ్డి, కట్కూరి బుచ్చిరెడ్డి,ముకుంద రెడ్డి, బద్దం ప్రవీణ్ రెడ్డి, నీలా కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, సాంబశివుడు, అరవింద్, కొండల్ రెడ్డి, నల్లోల్ల కనకయ్య, పణిరాజు, వెంకటేష్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సంపాదకీయం

## మాకు లక్ష్మణరేఖ ఉంది..!

రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో గవర్నర్లకు, రాష్ట్రపతికి న్యాయస్థానం కాలపరిమితిని నిర్దేశించలేదని సుప్రీం కోర్టు తెలిపింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలకు జవాబిస్తూ.. పెండింగ్ బిల్లుల ఆమోదంపై గడువు విధించడం రాజ్యాంగానికి తగదని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఈ తీర్పు ద్వారా గవర్నర్‌కు అపరిమిత అధికారం లభించలేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణ అధికారం ఉన్నప్పటికీ.. కారణం చెప్పకుండా బిల్లులను శాసనసభకు తిరిగి పంపడం కుదరదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఆర్టికల్ 143 కింద పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ పై సుప్రీంకోర్టు స్పందిస్తూ బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు ఎటువంటి కాలపరిమితిని నిర్ణయించలేదని తెలిపింది. గవర్నర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేశారని పేర్కొంటూ సుప్రీంకోర్టు బిల్లును ఆమోదించలేదని కూడా కోర్టు పేర్కొంది. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ఆర్టికల్ 200/201 ప్రకారం బిల్లుపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్, రాష్ట్రపతికి కోర్టు కాలపరిమితిని నిర్ణయించలేమని కోర్టు తెలిపింది. బిల్లుపై నిర్ణయం తీసుకునేందుకు వారిని కాలపరిమితిలో బంధించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ బిల్లును ఆమోదించవచ్చు, అసెంబ్లీకి తిరిగి పంపవచ్చు లేదా రాష్ట్రపతికి పంపవచ్చు, అయితే అసెంబ్లీ ఏదైనా బిల్లును తిరిగి పంపితే, గవర్నర్ దానిని ఆమోదించాల్సి ఉంటుందని కోర్టు తెలిపింది.బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్లు నిర్ణీత సమయాలను పాటించాలని బలవంతం చేయరాదని సుప్రీంకోర్టు బుధవారం ఒక ముఖ్యమైన తీర్పు ఇచ్చింది. వారి చర్యలు “న్యాయబద్ధమైనవి” కాదని, బిల్లు చట్టంగా రూపొందించిన తర్వాత మాత్రమే న్యాయ సమీక్ష ప్రారంభించవచ్చని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసిందిఆర్టికల్స్ 200 ,201 ప్రకారం కోర్టులు కాలపరిమితితో కూడిన చర్యను నిర్దేశించవచ్చా లేదా అనే దానిపై స్పష్టత కోరుతూ రాష్ట్రపతి సూచనకు ప్రతిస్పందిస్తూ, అటువంటి గడువులను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది. చట్టాన్ని నిర్వహించేటప్పుడు రాజ్యాంగ అధికారులు నిర్ణీత వ్యవధిలో చర్య తీసుకోవాలని న్యాయపరంగా బలవంతం చేయవచ్చనే భావనను ఈ తీర్పు సమర్థవంతంగా పక్కన పెడుతుంది.న్యాయ పరిశీలన పరిమితులను వివరిస్తూనే, కోర్టు నిష్క్రియాత్మకతకు వ్యతిరేకంగా బలమైన హెచ్చరిక జారీ చేసింది. గవర్నర్ నిర్ణయం యోగ్యతలను పరిశీలించలేకపోయినా, “బిల్లులను నిరవధికంగా నిలిపివేయడం, విధానపరమైన ప్రతిష్టంభనలను సృష్టించడం రాజ్యాంగానికి విరుద్ధం” అని అది నొక్కి చెప్పింది.భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవై, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్ నాథ్, పిఎస్ నరసింహ, ఎఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం పది రోజుల పాటు విచారించింది. సెప్టెంబర్ 11న కోర్టు తన అభిప్రాయాన్ని రిజర్వ్ చేసింది.తమిళనాడు గవర్నర్ కేసులో ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు కారణంగా ప్రెసిడెన్షియన్ రిఫరెన్స్ వివాదం మేలో వెలుగులోకి వచ్చింది. ఈ తీర్పు ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్లు నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితిని నిర్దేశించింది. ఇప్పుడు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు అధికారిక మార్గదర్శకత్వాన్ని అందించనుంది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి పంపిన 11 బిల్లుల్ని అక్కడి గవర్నర్ బీఎన్ రవి ఆమోదించకుండా పక్కనబెట్టేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలాగే పంజాబ్, కేరళ గవర్నర్లు కూడా తమ అసెంబ్లీలు పంపిన బిల్లుల్ని ఆమోదించలేదు. వీటిపై దాఖలైన పిటిషన్లపై స్పందించిన సుప్రీంకోర్టు.. రాష్ట్రపతి, గవర్నర్లు మూడు నెలల్లో బిల్లుల్ని ఆమోదించి పంపాల్సిందేనని, లేకపోతే ఆటోమేటిగ్గా అవి ఆమోదం పొందినట్లేనని కీలక తీర్పు ఇచ్చింది. అప్పటికే తమిళనాడు గవర్నర్ పెండింగ్ లో పెట్టిన 11 బిల్లుల్ని ఆటోమేటిగ్గా అమోదిస్తూ ఆదేశాలు కూడా ఇచ్చింది.దీనిపై ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సుప్రీంకోర్టు వివరణ కోరారు. రాజ్యాంగంలో ఈ మేరకు ఉన్న నిబంధనల్ని ఓసారి పరిశీలించాలని కోరారు. దీంతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది.రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదం విషయంలో గడువులు పెట్టలేమని తేల్చిచెప్పేసింది. బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లు సమయపాలనకు కట్టుబడి ఉండలేరని సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చింది. ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం.. రాష్ట్రపతి లేదా గవర్నర్ల చర్యలు న్యాయబద్ధమైనవి కాదని, బిల్లు చట్టంగా మారినప్పుడే న్యాయ సమీక్షను ప్రారంభించవచ్చని తేల్చేసింది.రాష్ట్రపతి.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును తనకు సమర్పించినప్పుడు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాల్ని వాడుకుంటూ కేబినెట్ అందించే సాయం, సలహాలకు గవర్నర్ కట్టుబడి ఉంటారా అని అడిగారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361ని ఆమె ఉదహరించారు. రాజ్యాంగంలోని అధికరణం 143(1) కింద 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించి.. న్యాయ సలహా కోరారు. ఏదైనా ప్రజాప్రాముఖ్యం ఉన్న అంశంపై 143(1) ప్రకారం సుప్రీంకోర్టు నుంచి న్యాయసలహా కోరే అధికారం రాష్ట్రపతికి ఉంది. దీంతో ఈ విషయంపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అత్యున్నత న్యాయస్థానం కోరింది. రాష్ట్రాల నుంచి స్పందన స్వీకరించిన సుప్రీంకోర్టు ఇరువైపుల వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసింది. ఈ వివాదం ఇలా ఉండగానే అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ కోర్సుల ప్రవేశ బిల్లుపై రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయడం ఆసక్తికరంగా మారింది.ఇది రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలు , విధులను నిర్వర్తించడంలో ఏ కోర్టుకు జవాబుదారీగా ఉండరని చెబుతోంది. దీంతో భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇవాళ ఇలా డెడ్ లైన్లు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని తేల్చేసింది.అలాగే బిల్లుల విషయంలో గవర్నర్‌కు 3 ఎంపికలు మాత్రమే ఉంటాయని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. బిల్లు ఆమోదం, అసెంబ్లీకి తిరిగి పంపడం, రాష్ట్రపతికి పంపటమే గవర్నర్ ముందు ఉన్న 3 ఎంపికని సుప్రీంకోర్టు పేర్కొంది. మూడు అధికారాలు కాకుండా నాలుగో అధికారం గవర్నర్‌కు లేదని తెలిపింది. ఆర్టికల్ 200 కింద గవర్నర్ ముందు నాలుగో ఎంపిక లేదని వెల్లడించింది. అలాగే బిల్లులను సుదీర్ఘకాలం పెండిగ్‌లో పెట్టడం సరికాదని సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. పున:పరిశీలనకు పంపకుండా నిలిపివేయడం సమాఖ్యవాదాన్ని ఉల్లంఘించడమేనని తెలిపింది



# జోరుగా సాగుతున్న నీళ్ల వ్యాపారం?!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** శుద్ధ జలం పేరిట కొందరు వ్యాపారులు మంచి నీళ్ల వ్యాపారంతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్ల నీళ్లను సరఫరా చేస్తున్నా.. నీళ్ల వ్యాపారం జోరుగానే సాగుతోంది. వాటర్ ప్లాంట్ కేంద్రాల నిర్వాహ కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కాలంతో సంబంధం లేకుండానే నీళ్ల వ్యాపారంతో యేటా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. సుమారుగా 50శాతం మంది ప్రజలు మినరల్ వాటర్ డబ్బా నీళ్లనే వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది.వేసవిలో ఈ వ్యాపారం మరింత ఊపందుకుంటుంది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన మినరల్ వాటర్.. ప్రస్తుతం పల్లెలకు కూడా సరఫరా అవుతుంది. ప్రతీ గ్రామంలో ఒకటి, రెండు వాటర్ ప్లాంట్లు వెలుస్తు న్నాయి. గతంలో ప్రభుత్వం ఏర్పా టు చేసిన ఆర్వో ప్లాంట్లు మరమ్మతు లకు నోచుకోకపోవడంతో ప్రజలు మినరల్ వాటర్ వైపే మొగ్గు చూపుతున్నారు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీళ్లు శుద్ధ జలమని అధికారులు ఎంత చెబుతున్నా.. ప్రజలు ప ట్టించుకున్నట్లే కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో అక్రమంగా మంచినీళ్ల వ్యాపారం జరుగు తున్నా.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదు. అంతటా నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్లను నడుపుతు న్నా.. సంబంధిత శాఖల అధికారులు ప ట్టించుకున్న దాఖలాలే కనిపించడమే లేదు. ఏదైనా ఫిర్యాదులు వస్తే హడావుడి చేయడం, ఆ తర్వాత సైలెంట్ అయిపోవడం అధికారులకు అలవాటుగా మా రిందంటున్నారు. ఇంత జరుగుతున్నా.. జిల్లా అధికారులు పట్టించు కోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కొంత మంది వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నేరుగా నీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాటర్ ప్లాంట్ కేంద్రాలలో నీటిని శుభ్రపర్చకుండానే సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. చాలా చోట్ల శుద్ధి చేయని నీటి క్యాన్లలోనే నీళ్లను నింపుతూ ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. ఆ నీటినే మినరల్ వాటర్గా భావిస్తున్న ప్రజలు అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ప్రతీ నిత్యం ప్లాస్టిక్ డబ్బాలను శుభ్రపర్చాల్సి ఉండగా.ఏ వాటర్ ప్లాంట్ కేంద్రంలో నూ ఇలాంటి పరిస్థితి కనిపించడం లేదు. 20లీటర్ల ప్లాస్టిక్ క్యాన్ను ఆరు నెలల వరకు వినియోగిస్తే దానిని తిరిగి వాడకూడదనే నిబంధన ఉన్నప్పటికీ.. అంతటా రెండు, మూడేళ్ళుగా ఒకే వాటర్ క్యాన్ను ఉపయోగిస్తూ నీటిని సరఫరా చేయ డం పరిపాటిగా మారింది. నాసిరకమైన ప్లాస్టిక్ డబ్బాలు, నొక్కులు పడి లోపలి భాగంలో నాచు, పాకురు పేరుకుపోతున్నా.. పట్టించుకోవడమే లేదని వినియోగదారులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలు పూర్తిగా నల్లబడిపోయి అధ్వానంగా కనిపిస్తున్నా.. మార్చే ప్రయత్నం కూడా చేయడం లేదు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే అవ కాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.వాటర్ ప్లాంట్ నిర్వాహకులు తన ఇంటి వద్ద, కానీ పొలంలో కానీ ఒక నీటీ బావిని (అనగా బోర్ )వేయించుకో ఇష్టారాజ్యంగా నీటిని సరఫరా చేస్తున్నా.. అడిగే వారే కరువవుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అసలు నిబంధనల ప్రకారం బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాం డర్డ్) నిర్ధేశించిన ప్రమాణాల ప్రకారమే నీటిని శుద్ధి చేయాలి. అలాగే విశాలమైన గదులతో పాటు ఏయిర్ కండిషన్ ఉన్న గదులు, ప్రయోగశాల తప్పనిసరిగా ఉండాలి. రసాయన శాస్త్రంలో గాని, మైక్రో బయాలజీ లో కనీసం డిగ్రీ పట్టా పొందిన వారు నీటి శుభ్రతను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎంత మోతాదులో కాల్షియం,

మెగ్నిషియం ఉందో? గమనిస్తూ ఉండాలి.కానీ, ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. కేవలం పదో తరగతి ఉత్తీర్ణత కాకపోయినా కొందరు యువకులను నియ మించుకొని యథేచ్ఛగా నీటివ్యాపారాన్ని నిర్వహి స్తున్నారు. అర్హత,అను భవం ఉన్న వారు ఎక్కడా కనిపించడం లేదు. అంతేకాకుండా నీటిని నింపడానికి ముందు ప్లాస్టిక్ క్యాన్లను శుభ్రంగాకడిగి రివర్స్ ఆస్మోసిస్‌వ్యవస్థ ద్వారా నీటిలో బ్యాక్టీరియాను నిర్మూలించాల్సి ఉంటుంది. ఆతర్వాత బయోలాజికల్ బ్యాక్టీరియా పరీక్షలు జరపాల ని నిపుణులు పేర్కొంటున్నారు.

### ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే..

# సోలార్ ప్లాంట్‌ను నిలిపివేయాలి

### -మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొల్మూరి శ్రీనివాస్

**మంథని(రామగిరి),తెలంగాణ దిశ :** సింగరేణి ఆర్‌జీ-3 ఏరియాలో ప్రజలు నివసించే ప్రాంతాల మధ్య కొనసాగుతున్న సోలార్ ఎక్స్టెన్షన్ ప్లాంట్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, బిజెపి నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.రామగిరి మండలం సెంటనరీ కాలనీలో ఎక్స్టెన్షన్ ప్లాంట్ నిర్మాణం చేసే ప్రాంతాన్ని బిజెపి నాయకులతో కలిసి మొలుమూరి శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం మొలు మూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రామగిరి మండలం ఆర్‌జీ-3 సెంటెనరీ కాలనీ, శ్రీలంక క్వార్టర్స్ పరిధిలో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు, వృద్ధులు, చిన్నారులు అధికంగా నివసిస్తున్నప్ప టికీ వారి ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా సోలార్ ప్లాంట్ నిర్మాణం కొనసాగించడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా ఇదే ప్రాంతానికి సమీపంగా ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ వల్ల పలువురు కార్మికులు, ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.పారిశ్రా మిక వాడల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే కార్మికులకు పలు రకాల ప్రమాదాలు ఎదురవుతాయని ఆయన వెల్లడించారు. యం త్రాంగం, రేడియేషన్, వేడి వికిరణం, పెనల్స్ నిర్వహణ సమయం లో ప్రమాదాలు పెరుగుతాయని, ప్లాంట్ నుండి ఉత్పత్తయ్యే ఎలక్ట్రో మాగ్నెటిక్ ఫీల్డ్ ప్రభావం దీర్ఘకాలంలో ఆరోగ్యపరమైన సమస్యలను కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. పారిశ్రామిక స్థావరాల కార్యకలాపాల్లో ఆటంకాలు, రవాణా అంతరాయం, కార్మికుల భద్రతకు ముప్పు వంటి సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయని ఆయన హెచ్చరించారు. పెద్ద ఎత్తున ఓబీ ప్రాంతాల్లో ఖాళీ భూములు ఉన్నప్పటికీ, ప్రజలకు దగ్గరగా మరో సోలార్ ఎక్స్టెన్షన్ ప్లాంట్



ఏర్పాటు చేయడం సింగరేణి యాజమాన్యం యొక్క నిరంకుశ తత్వాన్ని సూచిస్తోందని శ్రీనివాస్ విమర్శించారు. రేడియేషన్ ప్రభావం గర్భిణీలు, వృద్ధులు, పిల్లలపై పడే ప్రమాదం ఉందని, దీనిపై యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సోలార్‌ప్లాంట్ నిర్మాణం చేపడుతున్న గుజరాత్ కంపెనీతో సింగరేణి యాజమాన్యం లోపాయకారి ఒప్పందాలు చేసుకుని కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే విధంగా ప్రవర్తిస్తోందని ఆయన మండిపడ్డారు. ఇదే ప్రాంతంలో గతంలో ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు పూజ కార్యక్రమాలు కూడా నిర్వహించారని ఆయన గుర్తుచేశారు. ఈప్లాంట్ పనులను తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు.పనులు నిలిపివేయ కపోతే న్యాయపరమైన చర్యలు తీసుకునికోర్టుద్వారా పని నిలిపివేయించడానికి సిద్ధంగా ఉన్నామని మొలు మూరి శ్రీనివాస్ హెచ్చరించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



### విద్యుత్ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,తెలంగాణ దిశ :**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్రసంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగి త్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లె గ్రామంలో విద్యుత్ వైర్లు,విద్యుత్ స్థంభాల పనులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో 140 గ్రామాలు గాను 4.03 కోట్ల నిధులు మంజూరు కాగా మొదటగా గొల్లపల్లి మండలం శ్రీరాము లపల్లె ఎస్సీ కాలనీలో శంకుస్థాపన చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. మండలంలోని శ్రీరాములపల్లె, దట్నూరు, గొల్లపల్లి గ్రామాలలో ఇండ్లపై ప్రమాదకరంగా విద్యుత్ తీగలు, విద్యుత్ స్థంభాల మరమత్తుల పనుల కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే 4.03 కోట్ల రూపాయలు మంజూరు చేశారని మంత్రి తెలిపారు. మంజూరైన పనులను విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ప్రారంభించి, వేగవంతంగా సకాలంలో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గొల్లపల్లి మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామం నుండి మల్యాల మండలంలోని మ్యాడంపల్లి గ్రామం వరకుమూడు కిలోమీటర్ల దూరం రోడ్డు పనులు త్వరలో పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ డిఈలు సుదర్శన్, గంగారం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విధ్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూమి కబ్జాపై తాసిల్దార్ కు ఫిర్యాదు

### - తుడుం దెబ్బ నాయకుల ఫిర్యాదు

### -స్పందించిన తహసిల్దార్

**తాండూర్,తెలంగాణ దిశ :**తాండూరు మండలంలోని కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 23లో గల భూమిని కొంతమంది గిరిజనేతరులు కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని మండల తాసిల్దార్ కు దెబ్బ నాయకులు ఫిర్యాదు చేశారు. స్పందించిన తాహసిల్దార్ మరి సిబ్బందినీ అట్టి భూమి పైకి పంపి వివరాలను తెప్పించుకున్నారు. తమవి కానీ భూములలో ఎవరైనా కబ్జాకు ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బమంచిర్యాల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మండిగ రవీందర్, తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి యపాల సమ్మయ్య, కిష్టంపేట మాజీ సర్పంచి గడ్డం మణికుమార్, కొలవార్ సేవా సంఘం మండల అధ్యక్షులు గోలిశెట్టి బాపు మండల నాయకులు మేడి చిలుకయ్య, టేకం రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

## మనిషి జీవితంలో మానసిక ప్రశాంతతే ముఖ్యం

### -వెల్నెస్ ట్రైనర్, మంథని అగ్రికల్చర్ ఏడి అంజని మిశ్రా




**మంథని,తెలంగాణ దిశ :** మనిషి జీవితంలో మానసిక ప్రశాంతతే అన్నింటికంటే ముఖ్యమైందని వెల్నెస్ ట్రైనర్, మంథని అగ్రికల్చర్ ఏడి అంజని మిశ్రా అన్నారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో యువత తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని,తమ జీవితంలో తీసుకునే నిర్ణయాల్లో ఏర్పడే గందరగోళంతోనే ఇలాంటి పరిస్థితి ఉంటుందన్నారు. ఎప్పుడైతే మానసికంగా ప్రశాంతత అలవాటు అవుతుందో అప్పుడు తాము తీసుకున్న నిర్ణయంపై ఓఅంచనా ఉంటుందన్నారు. ఆవేశంలో తీసుకుని నిర్ణయాలు ఇబ్బందులకు దారి తీస్తాయన్నారు. తల్లిదండ్రులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారిని ఇబ్బందులు గురి చేసే విధంగా ప్రవర్తించవద్దన్నారు. నిత్యం సాధన ద్వారా మనసును అదుపులో ఉంచే విధంగా ప్రాక్టీస్ చేయాలన్నారు.

## గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినీల సౌకర్యార్థం గీజర్ అందజేత

**మంథని,తెలంగాణ దిశ :**మంథని గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినిలకు చలికాలం దృష్ట్యా గీజర్ సౌకర్యం కల్పించి ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా ఔదార్యం చాటుకున్నారు. ఇటీవల అమ్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సును గిరిజన ఆశ్రమ కళాశాలలో నిర్వహించగా విద్యార్థినిలు గీజర్ లేక ఇబ్బందులు పడుతున్నా మని ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా డాక్టర్ మాథ్యూ డేనియల్ దృష్టికి తీసుకురావడంతో విద్యార్థుల సౌకర్యార్థం గీజర్ మంజూరు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ, లెక్చరర్స్ శ్రీలత, రజిత, విశ్వశాంతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!



**కాకినాడ,తెలంగాణ దిశ :** గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తె లిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గు రించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈచీరమేను రేటు కూడా అంతేస్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకా లు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేం దుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుం దం టుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూ హంగా నీటి ఉపరితలంపై నురగలాతేలుతూ కదులుతుంటాయి.. నీటిఅలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమూహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది.ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలోఉ ంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూ హంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడం తో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు.గోదావరిలో అరుదుగాదొ రికే ఈ సీజనల్ చీరమేను కోసంమాంస ప్రియులు ఎందు కు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉ ంటాయని చెబుతుంటారు.. చీరమేను చింతకాయ పులుసు, చీరమేను మసాలా కూర, చీరమేనుతో కలిపి వేసిన గారెలు అబ్బో ఆ టేస్టే వేరే లెవెల్ అంటుంటారు గోదావరి ప్రజలు.. ప్రస్తుతం చీరమేను యానాం చేపలమార్కెట్‌లో దొరుకుతోంది.. ధవళేశ్వరం, అంతర్వేది, ఓడలరేవు ఇలా చాలా ప్రాంతాల్లో ఈ చీరమేను లభ్యం అవుతోంది.. కొంతమంది కిలోల లెక్కన విక్రయాలు చేస్తుండగా కొంత మంది కొలతల ప్రకారం అంటే శేరు, తవ్వ,సోల ప్రకారం కొలిచి అమ్ముతు న్నారు.

# గృహ రుణాల్లో ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భళా..!

**-50 శాతానికి పెరిగిన మార్కెట్ వాటా**

**-క్రిఫ్ హై మార్క్ రిపోర్ట్**



న్యూఢిల్లీ : గృహ రుణాల్లో ప్రయివేటు రంగ బ్యాంక్‌లు అధిక వడ్డీ రేట్లను వసూలు చేయడంతో రుణగ్రహీతలు ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. దీంతో ఈ విభాగం రుణాల మార్కెట్‌ల్లో ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల మార్కెట్ వాటా 50 శాతానికి చేరిందని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. ఇటీవల ఆర్‌బిఐ వరుసగా తగ్గించిన వడ్డీ రేట్లను ఖాతాదారులకు బదిలీ చేయడంలో ప్రయివేటు విత్త సంస్థలు సరిగ్గా స్పందించకపోవడంతో రుణగ్రహీతలు పిఎస్‌బిలను ఆశ్రయించి ఉండొచ్చని తెలుస్తోంది. తీవ్ర పోటీ కలిగిన ఈ రుణ మార్కెట్‌లో ప్రయివేటు రంగ బ్యాంక్‌లను ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు అధిగమించాయని క్రెడిట్ బ్యూరో సంస్థ క్రిఫ్ హై మార్క్ సోమవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. సెప్టెంబర్ నాటికి కొత్తగా జారీ చేయబడిన మొత్తం గృహ రుణాల విలువలో పిఎస్‌బిల వాటా 50 శాతానికి చేరుకుందని తెలిపింది. ఆ రిపోర్ట్ వివరాలు.. గృహ రుణాల జారీలో ప్రయివేటు రంగ బ్యాంకులను పిఎస్‌బిలు అధిగమించి మార్కెట్ లీడర్‌షిప్‌ను సాధించాయి. మొత్తం గృహ రుణాల మార్కెట్ సెప్టెంబర్ చివరి నాటికి రూ. 42.1 లక్షల కోట్లకు చేరుకుంది. ఏడాదికేడాదితో పోల్చితే 11.1 శాతం పెరుగుదల నమోదయ్యింది. మొత్తం యాక్టివ్ రుణాల సంఖ్య స్వల్పంగా పెరగడంతో పాటుగా సగటు రుణ మొత్తం పెరిగింది. దాదాపు 40 శాతం గృహ రుణాలు రూ.75 లక్షల కంటే ఎక్కువ విలువ కలిగినవిగా ఉండటం విశేషం. మొత్తం వినియోగ రుణాల విభాగం 15.3 శాతం పెరిగి రూ.109.6 లక్షల కోట్లకు చేరుకుందని క్రిఫ్ హై మార్క్ తెలిపింది. "ఈ విభాగంలో బంగారంపై రుణాలు వేగవంతమైన వృద్ధిని సాధించాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు విలువ, సంఖ్యలోనూ తమ మార్కెట్ అధిపత్యాన్ని పెంచుకున్నాయి. భౌగోళికంగా జనాభా విభాగాలలో మరింత బాధ్యతాయుతంగా విస్తృత ఆధారిత ఆర్థిక సాధికారతను ప్రోత్సహించాయి." అని క్రిఫ్ హై మార్క్ ఛైర్మన్ సచిన్ సేథ్ పేర్కొన్నారు. గడిచిన సెప్టెంబర్ ముగింపు నాటికి కన్స్యూమర్ డ్యూరెబుల్స్ రంగం రుణాల జారీలు మందగించి.. 10.2 శాతం పెరుగుదలతో సరిపెట్టుకున్నాయని ఆ సంస్థ పేర్కొంది.

# ఎమ్మెల్యే సోదరుడి ఆస్తులు అటాచ్ మెంట్..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** అక్రమ మైనింగ్, మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడుగూడెం మధుసూదన్‌రెడ్డి యజమానిగా ఉ న్న సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థకు చెందిన సుమారు రూ. 80.05 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ విభాగం జప్తు చేసింది. ఈ మేరకు ఈడీ కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థ తమకు కేటాయించిన క్వారీ పరిమితికి మించి తవ్వకాలు జరపడంతో పాటు, ప్రభుత్వానికి సంబంధించిన ఇతర భూముల్లోనూ అక్రమ మైనింగ్‌కు పాల్పడింది.దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారం గా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో గూడెం మధుసూదన్‌రెడ్డిపై గతంలో కేసు నమోదైంది. పోలీసుల దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. ఈ అక్రమ మైనింగ్ వల్ల రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి రూ. 39.08 కోట్ల నష్టం వాటిల్లింది. అయితే నిందితులు ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా సుమారు రూ. 300 కోట్లు లబ్ధి పొందారని వెల్లడైంది. పోలీసుల దర్యాప్తు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (ఖఓఒం) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో గతంలోనే సోదాలు నిర్వహించి, కీలక ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకుంది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థకు కేటాయించిన మైనింగ్ లైసెన్సును మధుసూదన్‌రెడ్డి, జి. విక్రమ్‌రెడ్డి భాగస్వాములుగా ఉన్న జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్‌కు సబ్-కాంట్రాక్టుకు ఇచ్చారు.ఈ విధంగా లైసెన్సును బదిలీ చేయడం నిబంధనల ప్రకారం చెల్లదని ఈడీ పేర్కొంది. మైనింగ్ ఉత్పత్తుల అమ్మకాలు చాలావరకు నగదు రూపంలోనే జరిగా యని, తద్వారా అక్రమ ఆదాయాన్ని దాచిపెట్టినట్లు ఈడీ వెల్లడించింది. అక్రమ మైనింగ్ ద్వారా ఆర్జించిన సొమ్మును ఉపయోగించి మధుసూదన్ రెడ్డి బినామీల పేర్ల మీద పెద్ద మొత్తంలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేరకు ఈడీ మొత్తం రూ. 80.05 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది.

# ఆ పది రాష్ట్రాలకే సంపన్నులు పరిమితం..

**- అక్కడే అభివృద్ధి కేంద్రీకృతం**

**- మిగిలిన భారతావనిలో అన్నీ సమస్యలే**

**- దేశంలో పెరిగిపోతున్న అంతరాలు**





న్యూఢిల్లీ : దేశంలో 1,687 మందికి వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపద ఉంది. అలాగే 358 మంది వద్ద ఎనిమిదిన్నర వేల కోట్ల సంపద పోగుపడి ఉంది. వీరందరి వద్ద కలిపి ఉన్న సంపద భారత జీడీపీలో దాదాపు సగానికి సమానమని హురున్ ఇండియా రిచ్ తాజా జాబితా తెలిపింది. ఈ గణాంకాలు దేశానికి గర్వకారణమ ని అనిపిస్తోంది కదూ ! కానీ నాణేనికి మరో వైపు కూడా చూస్తే చేదునిజాలు బయటపడతాయి. కనిపిస్తున్న సుందర దృశ్యం అదృశ్య మవుతుంది. ఈ సంపద అంతా దాదాపుగా దేశంలోని కొన్ని ప్రాంతా లలోనే కన్పిస్తుంది. భారతదేశానికి చెందిన మిలియనీర్ కుటుంబాల లో సగానికి పైగా కుటుంబాలు మహారాష్ట్ర, ఢిల్లీ, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లోనే ఉండడం గమనార్హం. తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా.. వీటిని కూడా కలుపుకుం టే భారత వృద్ధిలో 90శాతం ఈ పది రాష్ట్రాలలోనే మనకు కన్పిస్తుంది. మరో మాటలో చెప్పాలంటే ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్ నగరాలలోనే సంపద సృష్టి జరుగుతోంది. మిగిలిన ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నాయి. హురున్ నివేదికను పరిశీలిస్తే పరస్పర విరుద్ధమైన అంశాలు ఎన్నో కన్పిస్తాయి. అది కేవలం సంపన్నుల జాబితా మాత్రమే కాదు. దేశంలో అభివృద్ధి ఎక్కడ కేంద్రీకృతమైంది, అది ఇంకా ఎక్కడ కన్పించడం లేదు అనే అంశాలను కూడా ఆ నివేదిక స్పృశించింది. కొన్ని రాష్ట్రాలలోనేఎందుకు కేంద్రీకృతం?: సంపద ఎక్కడఉంటే అక్కడ అవకాశాలు లభిస్తాయని చెబుతుంటారు. మహారాష్ట్రలో వాణిజ్య రాజధాని ముంబయి ఉంది. ఆ రాష్ట్రంలో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపద ఉన్న వారు 548 మంది. అంటే దేశంలో ఉన్న సంపన్ను ల్లో సగం మంది మహారాష్ట్రలోనే ఉ న్నారన్న మాట. ఢిల్లీలో 223 మంది సంపన్నులు ఉండగా కర్నాటక, గుజరాత్, తమిళనాడు, తెలం గాణలో మిగిలిన వారు నివసిస్తున్నారు. దీనిని బట్టి అర్థమవుతున్న విషయం ఏమిటంటే ఎక్కడ డబ్బు ఉంటే అక్కడ వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. మౌలిక సదుపాయాలు ఉంటాయి. పెట్టుబడిదారులకు విశ్వాసం కలుగుతుంది. ముంబయి లేదా బెంగళూరులో వ్యాపారం ప్రారంభించాలని అనుకుంటే పెట్టుబడిని సమీకరించడం సులభం. నిపుణులైన సిబ్బంది లభిస్తారు. డబ్బు ఖర్చు చేసే వినియోగదదారులూ దొరుకుతారు. అదే ఇండోర్‌లోనో పాట్నాలోనూ వ్యాపారం చేస్తే అభివృద్ధి చెందడానికి చాలా కాలం పడుతుంది. ఏం తయారు చేస్తున్నామన్న దాని కంటే ఎక్కడ తయారు చేస్తున్నామన్నదే ముఖ్యమని ఓ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ యజమాని వ్యాఖ్యానించారు.

# "హ్యాండ్" ఇస్తారా అండగా నిలబడతారా..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై జనాభి ప్రాయం తెలిపే ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. గ్రామీణ, ప ట్టణ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితి, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపైనే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పబోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండేళ్లు దాటి పోయింది. ఈ రెండేళ్లలో ఒకే ఒక ఉప ఎన్నిక జరిగింది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎ న్నికల్లో విజయం సాధించినప్పటికీ అది అధికారంలో ఉన్న పార్టీపై ప్రజలు మొగ్గు చూపారని అనుకోవాలి. కానీ నేడు అలా కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయి. పల్లెలు, పట్టణాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. అయితే ఈ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిష్టాత్మక మని చెప్పాలి. ఎందుకంటే ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంతో పాటు ఇచ్చిన హామీలను ఏ మేరకు అమలు జరిపారన్న దానిపైనే ఈ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసే అవకాశము ంది. ప్రధానంగా రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పథకాన్నిఅమలు చేసినప్పటికీ యూరియా కొరత కొంత రైతుల్లో అసంతృప్తి ఉంది. మరొకవైపు ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఈ ప్రభుత్వంలో బాగానే విడుదలయ్యాయి. అయినా నిరుద్యోగ యువతలో ఎంత మేరకు అసంతృప్తి ఉందన్నది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా స్పష్టమవుతుందిఇక ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేసింది. ఇది తమకు పాజిటివ్ గా ఓటింగ్ ఉ ంటుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేసుకుంటున్నారు. మరొకవైపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కూడా ఒకరకంగా తమకు అనుకూల ంగా మారతాయని భావిస్తున్నారు. అయితే ఇచ్చిన హామీలు ఎంతమందికి అమలయ్యాయి ఎంత మంది లబ్ధి పొందారు గత ప్రభుత్వం లో లబ్ధి పొందిన వారితో పాటు ఈ ప్రభుత్వంలో మరికొంత మంది ప్రయోజనం పొందారా లేక కోత విధించారా అనేది ఫలితాలను బట్టి వెల్లడవుతుంది. గత ప్రభుత్వంలో కల్యాణ లక్ష్మి పథకం అమలయ్యేది. ఇలా కొన్ని హామీలను అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళుతుంది. మరి ప్రజలు హ్యాండ్ ఇస్తారా కాంగ్రెస్ కు అండగా నిలబడతారా అన్నదిఎన్నికల ఫలితాల మాత్రమే తెలియనుంది.రాష్ట్రంలోని 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 12,733 పంచయతీలకు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగ నున్నాయి.తెలంగాణలో నేటి నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు 1.12 లక్షల పోలింగ్ స్టేషన్లను గుర్తించా రు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నా యి. ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 31 న తొలి విడత పోలింగ్ జరగనుంది. పంచాయతీలకు రెండో విడత పోలింగ్ నవంబరు నాలుగో తేదీన, మూడో విడత నవంబరు 8వ తేదీన నిర్వహించనున్నా రు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నవంబరు 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ జరగనుంది.

# శిథిలావస్థకు నిజాంసాగర్..?



**నిజామాబాద,తెలంగాణ దిశ :** కామారెడ్డి జిల్లాలోని అతి పురాతనమైన నిజాంసాగర్ ప్రాజెక్టు భద్రతపై నీలి మేఘాలు కమ్ముకుంటున్నాయి. 100 సంవత్సరాల క్రితం నిజాం కాలంలో నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు కు సరియైన మరమ్మత్తులు లేని కారణంగా శిథిలావస్థకు చేరే పరిస్థితి దాపురించింది. ప్రాజెక్టుపై గుంతలు పడిన అధికారులు పట్టించుకోవడం లేదు. భారీ వర్షాలు కురవడంతో పాటు భారీ వరద ప్రాజెక్టు లోకి వచ్చి చేరుతుండడంతో చిన్న చిన్న గుంతలు పెద్ద గుంతలుగా మారి ప్రాజెక్టు కట్ట పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నూతన ప్రాజెక్టులనిర్మాణంపై ఉన్న శ్రద్ధ నిజాం కాలంలో నిర్మించిన 100 సంవత్సరాలు పూర్తయిన నిజాంసాగర్ ప్రాజెక్టును కాపాడుకోవ డంలో అధికారులు, పాలకులకు భద్రతపై చిత్తశుద్ధి లేదనేది జగమెరిగిన సత్యం. గత నెల రోజుల నుండి నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తుండడంతో తరచూ వరద గేట్లు మోరాయిస్తున్నాయి. దానికి తోడు ప్రాజెక్టు కట్టపై ఉన్న రిటైనింగ్ వాల్ పక్కన రోడ్డుపై మోకాళ్ళోదు గుంతలు ఏర్పడడంతో ప్రాజెక్ట్ భద్రతపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మోకాలులోది గుంతలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న సంబంధిత అధికారుల కు పట్టనట్లు కనిపిస్తోంది. పురాతన ప్రాజెక్టుపై చిన్నపాటి గుంతలు ఏర్పడ్డ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉన్న ఇవేమీ తమకు పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. గతంలో నిజాంసాగర్ ప్రాజెక్టు పరిధిలో సిబ్బంది తక్కువ ఉండడంతో సరియైన మరమ్మత్తులు చేయలేదు.ఇప్పుడు గతంలో పనిచేసిన గ్రామ సేవకులను నీటిపారుదల శాఖ లో విధుల్లోకి తీసుకోవడంతో సరిపడా సిబ్బంది ఉన్నారు. సిబ్బంది ఉన్న తాత్కాలిక మరమ్మత్తు పనులు చేయడంలో ఇబ్బంది ఏమిటనేది అధికారులకే తెలియాలి. చిన్నపాటి మరమ్మత్తుల సైతం నిర్లక్ష్యం చేస్తూ పోతే పెద్ద ప్రమాదం ఏర్పడే అవకాశాలు లేకపోలే దు. ఇకనైనా నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి నిజాంసాగ ర్ ప్రాజెక్టుపై ఏర్పడిన గుంతలను పూడ్చి ప్రాజెక్టు భద్రతను కాపాడుతారో లేదో వేచి చూడాల్సిందే.

# మధురవనం దోపిడీ..!

**నల్గొండ,తెలంగాణ దిశ :** అది కొండమల్లేపల్లిలోని మండలంలోని కోల్‌ముం తల్‌పహాడ్ గ్రామం. పైగా హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవే. ఇంకేముందీ పచ్చని భూముల్ని వెంచర్లుగా మార్చేసి.. రంగురం గుల బ్రోచర్లతో కస్టమర్లను బురిడీ కొట్టించి.. ఆఫర్ల పేరుతో ప్లాట్లను అంటగడుతున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ భారీ ఫామ్ లాండ్ దందాకు తేరలేపింది.మధురవనం పేరుతో ఏకంగా 243 ఫామ్ ల్యాండ్ ప్లాట్లను వెంచర్‌గా చేసి విక్రయాలను మొదలు పెట్టింది. అయితే సదరు వెంచర్ ఏర్పాటుకు కనీస అనుమతులు లేకపోవడం గమనార్హం. అయితే ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ దందాకు రెవెన్యూ యంత్రాంగం వంతపాడుతుండడం కొసమెరుపు. వ్యవసాయ భూమిని గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు కొండమల్లేపల్లి తహసీ ల్దార్ కార్యాలయం వేదిక అయ్యింది. ఇంత జరుగుతున్నా జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదు.కొండమల్లేపల్లి మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 89,90,92,93ల్లో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ఆధ్వర్యంలో మధురవనం పేరుఫ్యామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటయ్యింది. ఈ వెంచర్‌లో ఒక గుంట దగ్గరి నుంచి మొదలు పెడితే.. ఐదారుగుంటల వరకు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నిజానికి డీటీసీపీ, రేరా వంటి అనుమతులేవి లేకుండానే ఫామ్‌ల్యాండ్ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి. అయితే సదరు వెంచర్ యాజమాన్యం ఇందులో కొత్త తరహా దందాకు తేరలేపింది. రిజిస్ట్రేషన్లు గుంటల్లో చేస్తున్నప్పటికీ.. అమ్మకాలు మాత్రం గజాల లెక్కన డబ్బులు దండుకుంటుండడం గమనార్హం. అయితే ప్రతి ఆదివారం స్పెషల్ ఆఫర్ పేరుతో కస్టమర్లను వెంచర్ వద్దకు తీసుకొచ్చి నాన్‌వెజ్ భోజనం.. రంగురం గుల బ్రోచర్లతో బురిడీ కొట్టించి ప్లాట్లను అంటగట్టేస్తున్నారు.పైగా హైదరాబాద్- నాగార్జున సాగర్‌హైవే కావడంతో హైదరాబాద్ మహానగరంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా కేంద్రాల నుంచి సైతం కస్టమర్లను కార్లలో తరలించి ప్లాట్లు కొనుగోలు చేసేలా మాయమాటలు చెబుతుండడం కొసమెరుపు.హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవేదే భవిష్యత్ అంతా.. ఫ్యూచర్‌లో ఇక్కడ సైతం ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వంటివి రాబోతున్నాయి. హైదరాబాద్ చుట్టూ పక్కలా భూమి అయిపోయింది. ఇక మిగిలింది ఈ హైవేకే. పైగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ మహానగరం భవిష్యత్‌లో పర్యాటకంగా కలిసిపోయే పరిస్థితి వస్తుందంటూ కస్టమర్లను గాలిలోనే మేడలు కట్టేలాచేస్తున్నారు.వాస్తవానికి సగటు సామాన్యుడు భవిష్యత్ అవసరాల కోసం.. పిల్లల ఫ్యూచర్ కోసం మాత్రమే ప్లాట్లను కొనుగోలు చేస్తుంటారు. ఆ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కస్టమర్లు ప్లాట్లు బుక్ చేసేవరకు వదలడం లేదు.ఈ దందాలో ఏజెంట్లు, దళారులకు భారీగా కమీషన్లు ఇస్తుండడంతో ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఇదే పనిచేస్తూ తొటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు. తీరా ఆ ఫాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే.. మస్తు తిప్పలు పడాల్సి వస్తుంది.

# 'సనాతన' ఉన్మాదం..!

దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై సనాతనధర్మోన్మాదం తలకెక్కించుకున్న న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన అత్యంత ఆందోళనకర ఘటన ప్రస్తుతం దేశంలో నెలకొన్న దుస్థితిని తెలుపుతుంది. అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకు భయం లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపుదూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. ఈ హఠాత్పరిణామంతో కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపజేసింది. కాగా దాడి చేసిన వ్యక్తి సనాతన ధర్మానికి అవమానం జరిగితే సహించబోమంటూ కోర్టు హాలులో చేసిన నినాదాలనుబట్టి దాడికి ప్రేరణ ఏమిటో, ఎవరో సులభంగానే బోధ పడుతుంది. జస్టిస్ గవాయ్‌పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతు న్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాలి. జస్టిస్ గవాయ్ పై దాడి ఘటన అదేదో సా దాసీదా యాదృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. కేవలం ఒక వ్యక్తి పిచ్చి అంతనకన్నా కాదు. వందేళ్ల ఆర్ఎస్ఎస్, పరివారం ప్రజల మెదళ్లకు ఎక్కించిన విద్వేష విషం.

ప్రజల్లో మత విభజన సిద్ధాంత భావజాల వ్యాప్తిని ఘటన ప్రతిబింబిస్తుంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక వ్యవస్థల ధ్వంసం సైద్ధాంతికం గా ఒక పథకం ప్రకారం సాగుతోంది. న్యాయ వ్యవస్థను సైతంవదిలిపెట్ట లేదు.జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. సనాతన ధర్మాన్ని మోడీ ప్రభుత్వం భుజానికెత్తుకొని ప్రచారం చేస్తున్న తరుణంలో, జస్టిస్ గవాయ్ పై దాడుల వంటివే సనాతనధర్మమా?మోడీ, బిజెపి సమాధానం చెప్పాలి. మన రాష్ట్రం లో సనాతన ధర్మంపై ప్రచారం చేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్, చీఫ్ జస్టిస్‌పై సనాతన వాది దాడిని ఖండిస్తారా, లేక మద్దతిస్తారో స్పష్టం చేయాలి. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తుండగా, ఇప్పటి వరకు బిజెపి, మోడీ ప్రభుత్వం నుంచి ఎలాంటి బహిరంగ స్పందన వెలువడలేదు. దీన్నిబట్టి దాడిని పరోక్షంగా స్వాగతిస్తున్నారనుకోవాలి. జస్టిస్ గవాయ్ దళిత కులానికి చెందిన వారైనందున, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ అయిన దగ్గర నుంచీ సంఘ్ పరివారం, బిజెపి ఆయన్ని లక్ష్యంగా చేసుకొని వ్యతిరేక ప్రచారం లంకించుకున్నాయి. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూర్వకంగా డుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. జస్టిస్ గవాయ్ తల్లిదండ్రులపై మహారా ష్ట్రలో నిసంఘ్ పరివార్ మూకలు సోషల్‌మీడియాలో వ్యతిరేక ప్ర చారం చేస్తుండటంపై వారు బహిరంగంగా నిరసన తెలియజేశారు. మహారాష్ట్రలోని అమరావతిలో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శతవార్షికోత్సవానికి రావాలన్న ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్లు గవాయ్ తల్లి ప్రకటించారు. బీహార్ ఓటర్ల సవరణ, గవర్నర్ల వ్యవహారశైలి తదితరాలపై గవాయ్ జారీ ఉత్తర్వుల నేపథ్యంలో రాజకీయ కారణాలు కూడా ఆయనపై దాడికి పురిగొల్పి ఉండవచ్చు. ఉద్దేశపూర్వకంగానే సంఘ్‌పరివారం, బిజెపి పగబట్టి వెంటబడి వేధిస్తున్నాయని అర్థమవుతుంది. ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమన్న పరివార్ హెచ్చరికగా గవాయ్ పై దాడిని పరిగణించాలి. విభజన, విషపూరిత రాజకీయాల ప్రభావంతో సాగుతున్న విద్వేష చర్యలను అందరూ కలిసి సమర్థవంతంగా ఎదుర్కోవాలి.

# కేసీఆర్ చాణుక్య వ్యూహం..!



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఒక అపార చాణక్యుడిలా గుర్తింపు పొందాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజలకు దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రెండే ళ్లు పూర్తి అవుతున్న తరుణంలో కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ బలహీనతలను ఉపయోగించి పార్టీని బలోపేతం, పునర్నిర్మించడంపై దృష్టి పెట్టారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారంలోకి వచ్చే వ్యూహం రూపొందిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో పెరిగిన అసంతృప్తి, ఇరిగేషన్ సమస్యలు, ఆర్థిక సంక్షోభాలు ఇవన్నీ కేసీఆర్ దీర్ఘకాలిక ఆలోచనలో భాగమే. 2023 ఎన్నికల ఓటమి తర్వాత, కేసీఆర్ ఎర్ర వల్లి ఫామ్‌హౌస్‌లోకి వెళ్లిపోయారు. ఇది కేవలం ఆరోగ్య సమస్యలు లేదా డిమోరలైజేషన్ కాదు ఇది ఒక ఆచరణాత్మక మౌనం. రేవ ంత్ రెడ్డి'స్వయం నిర్బంధన' అని ఎగతాళి చేసినప్పటికీ, ఈ దూరం వారికి ప్రభుత్వ చర్యలను దగ్గరగా పరిశీలించే అవకాశాన్ని ఇచ్చింది. ఫలితంగా, కాంగ్రెస్ పాలనలోని లోపాలు రైతుల రుణమాఫీలో ఆలస్యం, రైతు బంధు చెల్లింపుల ఆలస్యం, హైడ్రా ద్వారా రియల్ ఎస్టేట్‌లో క్షీణత ఇవన్నీ బీఆర్ఎస్‌కు ఆయుధాలుగా మారాయి. ఈ మౌనం, పార్టీ క్యాడర్‌లో ఆందోళన కలిగించినప్పటికీ, కేసీఆర్‌కు 'తెలంగాణ బాపూ' ఇమేజ్‌ను పునరుద్ధరించే సమయాన్ని ఇచ్చింది. ఇటీవలి పోల్స్‌లో కూడా, ప్రజలు కేసీఆర్‌ను 'ఫామ్‌హౌస్' కంటే 'పబ్లిక్ గవర్నెన్స్'కు ప్రిఫర్ చేశారు, ఇది కాంగ్రెస్ స్వయంపోల్‌లో కూడా స్పష్టంగా కనిపిం చింది. బీఆర్ఎస్ పునరుద్ధరణకు కేసీఆర్ రూపొందించిన ప్లాన్, గ్రాస్‌రూట్ స్థాయిలో ప్రారంభమై, రాష్ట్రవ్యాప్త చర్చలతో ముగుస్తోం ది. 2025 ఫిబ్రవరిలో పార్టీ సిల్వర్ జూబిలీ జరుపుతూ, వారు మెంబర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభించారు, ఇది కేవలం సంఖ్యలు పెంచడం కాదు ప్రజల అసంతృప్తిని రాజకీయ ఊపందుకునేందుకు ఉద్దేశించినది. రైతు ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్ల సమస్యలు, విద్యార్థుల అభ్యంతరాలు ఇవి పార్టీ సమావేశాల్లో చర్చనీయాంశాలుగా మారాయి. కేసీఆర్, 'కాంగ్రెస్ పాలనలో ప్రజలు బాధపడుతున్నారు, మేము వారి పక్షంలో నిలుస్తాం' అని ప్రకటించారు. కేటీఆర్,'మా తండ్రి సరైన సమయంలో రావడం తెలుసు' అని చెప్పడం, వారి కుటుంబ వ్యూహాన్ని సూచిస్తుంది కేసీఆర్ లీడర్‌షిప్‌లో, కేటీఆర్ యువతను టార్గెట్ చేస్తూ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఇటీవలి డెఫెక్షన్లు (ఎమ్ఎల్ఏలు కాంగ్రెస్‌లోకి వెళ్లడం) కూడా బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారవచ్చు బైఎలక్షన్లు జరిగితే, ప్రజలు 'కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్' మధ్య ఎంపిక చేస్తారని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు.కేసీఆర్ వ్యూహంలో కీలకం, కాంగ్రెస్ పాలనలోని లోపాలనుహైలైట్ చేయడం. 420ప్రామిస్‌లలోచాలా ఇంకా అమలుకాలేదు రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు అసంతృప్తితో ముందుకు వస్తున్నారు.కలేశ్వరం ప్రాజెక్ట్ పంపులు ఆఫ్ చేయడం, యూరియా కొరత వంటి సమస్యలను ఎత్తి చూపారు. ఇది మాత్రమే కాదు, బీజేపీతో 'టాకిట్ అండర్‌స్టాండింగ్' ఆరోపణ లను ఎదుర్కొని, వారిని 'అంటీతెలంగాణ' గా చిత్రీకరిస్తున్నారు. ఫలితంగా, అంటీఇంకంబెన్సీ పెరుగుతోంది రియల్ ఎస్టేట్ క్షీణత, కన్‌స్ట్రక్షన్ ఆగిపోవడం వంటివి ప్రజల్లో కోపాన్ని మరింత పెంచుతున్నాయి. కేసీఆర్ ఈ అసంతృప్తిని ప్రజా ఉద్యమంగా మలిచి, 2026-28 మధ్య తిరిగి రావడానికి సిద్ధమవుతున్నారు.

# మహిళా ఓటు బ్యాంక్ పై కన్ను

రాజమండ్రి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ఓటు బ్యాంకు ఎప్పటినుంచో కీలకపాత్ర పోషిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ దీనిపై పెద్ద ఎత్తున ఆధారపడింది. ఆ సమయంలో దాదాపు 40 శాతం ఓట్లు ఆ పార్టీకి వచ్చాయి. అధికారంలోకి రాకపోయినా 11 సీట్లు మాత్రమే గెలుచుకున్నప్పటికీ ఓటు శాతంలో మాత్రం గణనీయమైన స్థాయిని సాధించింది. ఈ ఓటింగ్‌లో మహిళల శాతం 26 పైగానే ఉందని పార్టీవర్గాలు చెప్పాయి. అందువల్ల మహిళలుతమకు పూర్తిగా అండగా ఉన్నారని, వారు నిజంగా "మహిళా పార్టీ" అనిపించుకున్నామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పలు మార్లు ప్రస్తావించారు. కానీ 2024 ఎన్నికల తర్వాత పరిస్థితులు మెల్లగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పుడు మహిళల ఓటు బ్యాంకును ఆకర్షించే దిశగా వ్యూ హాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. ఇప్పటికే "సూపర్ సిక్స్" కింద ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, "తల్లికి వందనం" పథకాలను అమలు చేస్తున్నారు. మరో రెండు ముఖ్యమైన పథకాలను మహిళలకు అంకితం చేయబోతున్నారని అధికార వర్గాల సమాచారం. అవి ఎన్టీఆర్ విద్యా లక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాలు. విద్యాలక్ష్మి పథకం కింద బాలికలు తమ చదువును ఉన్నత స్థాయికి కొనసాగించేందుకు సులభ వడ్డీ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల వరకు రుణం బ్యాంకుల ద్వారా అందించనున్నారు. వీటిని సులభమైన ఈఎంఐల రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే యువతులకు కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణాన్ని అందజేయాలని నిర్ణయించారు.ఈ రెండు పథకాలు కూడా మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలకు ఉపయుక్తంగా మారుతాయని ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం ప్రకారం ఈ పథకాలు మహిళా ఓటు బ్యాంకును మరింత బలపరుస్తాయి. వైసీపీ ఇప్పటి వరకు మహిళా ఓటర్లను తమ అంకిత భావంతోనే నిలుపుకుంటామనుకుంది. కానీ కొత్తగా వస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఆ వ్యూహం తప్పిపోతుందేమోనన్న ఆందోళన వారికి పెరుగుతోంది.అసలైన పరీక్ష మాత్రం రాబోయే ఎన్నికలలోనే ఉంటుంది. మహిళలకు అందిస్తున్న ఈ సహాయాలు ఏ పార్టీకి లాభం చేకూరుస్తాయో, ఎవరికీ నష్టం కలిగిస్తాయో అనేది ఆ సమయానికే తేలుతుంది. కానీ ఇప్పటివరకైతే, మహిళల మద్దతు కోసం రెండు ప్రధాన పార్టీల మధ్య పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్టే కనిపిస్తోంది.

# సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం..!



జయశంకర్ భూపాలపల్లి.: ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం స్మగ్లర్లకు వరంలా మారింది. సబ్సిడీ బియ్యం సరిహద్దులు దాటుతున్న రాష్ట్ర సరిహద్దుల్లోని అధికారుల్లో చలనం లేదు. కాళ్ళు లేని బియ్యం స్మగ్లర్ యదేచ్ఛగా పేదల బియ్యంను లారీల్లో తరలిస్తున్న కండ్లున్న అధిక్షరులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నింస్తున్నారు. పిడిఎస్‌రైస్ అక్రమ సరఫరాలో సమూల మార్పులు తీసుకొచ్చిన అక్రమ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. పొరుగు రాష్ట్రాల్లో దొడ్డు బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో ఇంతకాలం స్మగ్లర్లు ఇష్ట రాజ్యాంగా నడిపింది. అయితే రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం సరఫరా చేసినట్లయితే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటారని భావించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో భాగంగా సన్న బియ్యం సరఫరాచేయడం మొదలుపెట్టింది. ఆహార భద్రతల కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో అవి దారి మల్లె అవకాశం ఉండదని వేసిన అంచనాలు మహారాష్ట్రకు చెందిన ఒక బడా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారి తలకిందుల చేసి ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించాడు. గతంలో 18రూపాయలకు కిలో చొప్పున దొడ్డుబియ్యం కొనుగోలు చేసిన అక్రమ వ్యాపారస్తులు సన్నబియాన్ని మాత్రం 24రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టుగా సమాచారం. సన్నబియ్యానికి పోరుగునే ఉన్న మహారాష్ట్రలో అంతగా డిమాండ్ లేనప్పటికీ తెలంగాణలోని రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం మాత్రం నల్ల బజారుకుతరలిపోతూనే ఉన్నాయి, గతంలో 80నుండి 90శాతం దొడ్డు బియ్యం స్మగ్లర్ల ద్వారా రవాణా కాగా ఇప్పుడు 40 శాతం వరకు పిడిఎస్ రైస్ అక్రమ రమణా అవుతున్నట్టుగా సమాచారం. సన్న బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీస్మగ్లింగ్ జరుగుతుందన్న సమాచారం అందుకున్న తెలంగాణసివిల్ సప్లై విజిలెన్స్ విభాగం అధికారులు మొదట్లో దాడులు చేశారు. రేషన్ దుకాణాలకు చేరాల్సిన సన్న బియ్యం కూడా దారి మల్లుతున్నాయని రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని నిరూపించారు. అయితే ఆ తర్వాత విజిలెన్స్ అధికారులు దాడులు నామమాత్రం కావడంతో నెమ్మదిగా వ్యాపారులు సన్నబియ్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు తమ పావులు కదుపుతున్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోని జిల్లా సిరోంచ తాలూకా కేంద్రానికి మంచిర్యాల జిల్లా చెన్నూరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ ప్రాంతం మీదగా సన్న బియ్యం సరఫరా అవుతున్నట్టుగా ప్రచారం జరుగుతుంది. గతంలో మాదిరిగానే కమిషన్ ఏజెంట్లు ఏర్పాటు చేసుకున్న బడా వ్యాపారస్తుడు వారికి కిలోకు రెండు వరకు కమిషన్ ఇచ్చాడని తెలిసింది. రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న సన్నబియ్యాన్ని సేకరించేందుకు సదరు వ్యాపారుల నెట్వర్క్ అన్ని గ్రామాల్లో పనిచేస్తునట్టుగా తెలుస్తోంది సరిహద్దులు గ్రామాలు చేరుకున్న రేషన్ బియ్యం గోదావరి నది దాటి సిరోంచకు తరిపోతున్నాయి,మహారాష్ట్రలోని వివిధ పట్టణాలలో బహిరంగ ంగా మార్కెట్లో విక్రయిస్తున్నట్లు సమాచారం ఆసిఫాబాద్ జిల్లాలోని ఓ ప్రాంతానికి కూడా రేషన్ బియ్యం సేకరిస్తున్నట్టుగా ప్రచారం జరుగుతుంది. మంచి ర్యాలీ ఆసిఫాబాద్ మార్గమధ్యలో ఓ రైల్వే స్టేషన్ సమీపంలో రేషన్ బియ్యంసేకరించి వ్యాపారులు దర్జాగా తమ దందా కొనసాగిస్తున్నారని ప్రచారంజరుగుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి రేషన్ బియ్యం ఈ ప్రాంతానికి చేరుతున్న తర్వాత వాటి సంచులు మార్చి బహిరంగ మార్కెట్లో 40 రూపాయల కిలో లేదా 45 రూపాయల కు విక్రయిస్తున్నట్టుగా సమాచారం, అయితే మహారాష్ట్రలోని సిరోంచకు తెలంగాణలోని మంచిర్యాల ఆసిఫాబాద్ రహదారిలోని రైల్వే స్టేషన్ సమీపంలో రెండు షెల్టర్లు పాయింట్లు కూడా ప్రధాన రహదారులుగా సమీపంలోఏర్పాటు చేసుకొని దందాకొనసాగిస్తున్నారని తెలిసిం ది.పిడిఎస్ రైస్ దందాల్లో పోలీసులు మామూల్లు అడుగుతున్నా రని చేతులు తడపాలని డిమాండ్ చేస్తున్నారని వ్యాపారులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్ర యించినట్లు సందర్భాలు ఉన్నాయి, లంచం ఇస్తూ పోలీసులుఅధికారులను రెడ్ హ్యాండెడ్గా రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేస్తున్న వ్యాపారులు ఏసీబీ పట్టించిన సంఘటనలు ఉన్నాయి. వీటి ఆధారంగా సివిల్‌సప్లై విజిలెన్స్ విభాగం దర్యాప్తు ఎందుకు చేయడంలేదన్నది కూడా అంతుచిక్కకుండా పోతుంది. రేషన్ బియ్యం అంత పెద్ద మొత్తంలో ఎక్కడకు తరలిపోతున్నాయి. ఆ బియ్యాన్ని పోలీసులు ఏసీబీకి పట్టించిన వ్యాపారికి ఏంసంబంధం ఉంది. అసలు ఆవ్యాపారి ఆబియ్యాన్ని అంత పెద్ద మొత్తంలో సేకరించడానికి కారణం ఏంటి. అన్న సమగ్ర వివరాలు తెలుసుకొని సివిల్ సప్లై చట్టాలకు పని చెప్పినట్లయితే ప్రధానంగా సిరోంచ తాలూకా కేంద్రానికి చెందిన ఒక తెలుగు వ్యాపారి జీవితాంతం ఊసలు లెక్కపెట్టే కేసులు కూడా ఉన్నాయని సమాచారం.

# ఫ్రీ మార్కెట్ అభూత కల్పన

## ఇబ్బడిముబ్బడి దిగుబడులతో నష్టాలు ఆంక్షలు విధించుకుంటేనే పురోగతి

న్యూఢిల్లీ: ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. యూరియా కొరతతో రైతులు ఎంతగా ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. ఇదంతాదూరదృష్టి లోపంగానే చూడాలి. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలంతా మళ్లీ ఉపాధి వదులకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటియూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణంకాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగామారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు.

# అమ్మాయి చదువుకు రామన్ మెగసెసే!





ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం అన్నదానితో సంబంధం లేకుండా మనల్ని ఉన్నత స్థితిలో నిలిపే ఒకే ఒక్క సోపానం విద్య. అది ఉంటే చాలు మనలో ఎక్కడలేని ఆత్మవిశ్వాసం వస్తుంది, బతుకు మీద భరోసా లభిస్తుంది. ముఖ్యంగా తీవ్ర లింగవివక్షకు గురవుతున్న ఆడపిల్లల జీవితాల్లో ఇది ఎనలేని మార్పును తెస్తుంది. ఈ విషయాన్ని మనసారా నమ్మిన మనిషి దిల్లీకి చెందిన సఫీనా హుస్సేన్. 'ఎడ్యుకేట్ గర్ల్స్ ఎన్‌జీవో'ను స్థాపించి దాని ద్వారా భారత్‌లోని 20 లక్షల మందికిపైగా ఆడపిల్లలకు విద్యాసేవ చేశారు. అందుకుగాను ప్రఖ్యాత రామన్‌మెగసెసే పురస్కారం లభించిందా సంస్థకు. ఈ సందర్భంలో ఎన్‌జీవోతో పాటు, దాని వెనకున్న వ్యక్తుల గురించి కొన్ని విలువైన విశేషాలు.. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించగలదన్న మాట ఎంత నిజమో, ఒక విద్యావంతుడు మరో విద్యావంతుడ్ని తీర్చిదిద్దగలడన్న మాటా అంతే సత్యం. అందుకే తాను శ్రమించి సంపాదించుకున్న చదువును పది మందికీ చేరువ చేసేందుకు పోరాటం చేయాలని నిశ్చయించుకుంది సఫీనా హుస్సేన్. దిల్లీలోని ఒక ఇరుకింట్లో నివసించేదామె కుటుంబం. ప్లస్‌టూ చదువు అయిపోయాక పెండ్లి చేద్దాం అని అనుకున్నారు ఇంట్లో వాళ్లు.

మూడు సంవత్సరాల పాటు ఆమె చదువుకు దూరం అయింది కూడా. కానీ, అదే సమయంలో బంధువు ఒకామె తనను చేరదీసింది. చదువు మీద ఎంతో మక్కువ ఉన్న సఫీనా ఆమె దన్నుతో ఏకంగా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో చోటు దక్కించుకుంది. ప్రఖ్యాత విద్యాసంస్థ నుంచి పట్టా పుచ్చుకోవడంతో కార్పొరేట్ ఉద్యోగాలు వరుస కట్టాయి. కానీ, ఆమె మనసు అక్కడ స్థిమితంగా లేదు. భారత్‌కి తిరిగి వచ్చి తనలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న ఆడపిల్లల చదువుకు అండగా ఉండాలని 2007లో ఎడ్యుకేట్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పింది.

లక్షల మందికి బాసట: ఆడపిల్లల చదువును ప్రోత్సహించేలా స్వచ్ఛంద సంస్థ స్థాపించాలనుకున్నప్పుడు దేశంలోని ఏయే రాష్ట్రాల్లో అత్యధికంగా బడి మానేస్తున్న పిల్లలు ఉన్నారన్న సర్వే చేశారు సఫీనా. దాని ఆధారంగా రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో తన అవసరం ఎక్కువగా ఉందని గ్రహించి అక్కడి గ్రామాల్లో పనిచేయడం ప్రారంభించారు. ప్రస్తుతం రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లోని 30,000 గ్రామాల్లో ఈ సంస్థ సేవలందిస్తున్నది. ప్రతి ఊరు లేదా ప్రాంతంలో 'టీమ్ బాలిక' పేరుతో వలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చేస్తారు. వాళ్లు ప్రభుత్వం, ఇతర స్థానిక సంస్థలతో కలిసి పనిచేస్తూ ప్రతి ఇంటిలోనూ బడి ఈడు పిల్లల్ని గుర్తించి వాళ్ల ఇండ్లకు వెళ్లి మాట్లాడతారు. కుటుంబ సభ్యుల్లో స్ఫూర్తి నింపి సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం చేసి తిరిగి బడిలో చేరేలా కృషి చేస్తారు. సంస్థకు ఇలాంటి 23 వేల టీమ్‌లు ఉన్నాయి.

ఇప్పటి దాకా 20 లక్షల మందికి పైగా ఆడ పిల్లలు వీళ్ల ద్వారా బడిబాట పట్టారు. మధ్యలో చదువు ఆపేసిన పెద్ద వాళ్లతోనూ పది పరీక్షలు రాయించి, వృత్తి విద్యా కోర్సుల్లో చేర్పించి, చిన్న స్థాయి ఉద్యోగాలు వచ్చేలానూ చూస్తారు. ఇలా దాదాపు 24 లక్షల మందికి సాయం చేసింది ఎడ్యుకేట్ గర్ల్స్. 'చదువు ఎంతో మంది ఆడపిల్లల జీవితాల్లో అత్యుత్తమ మార్పుల్ని తెచ్చిందనీ, ఇలా తమ ద్వారా తిరిగి పుస్తకం పట్టుకునే వారి సంఖ్య కోటి దాటాలన్నదే లక్ష్యమనీ, తమ కృషికి మెగసెసే పురస్కారం లభించడం చెప్పలేనంత ఆనందాన్నిచ్చిందనీ' అంటున్నారు సఫీనా.

## విద్యార్థి సంద్రంగా డిస్ట్రిక్ట్ సైన్స్ ఎగ్జిబిషన్



**బోధన్,తెలంగాణ దిశ :** శాస్త్ర,సాంకేతిక అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, విజ్ఞానశాస్త్రాల ప్రాధాన్యత పై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన్‌లోని విజయ మేరి హై స్కూల్‌లో నిర్వహిస్తున్న జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థి సంద్రంగా మారిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు తమ క్రియేటివిటీ, ప్రతిభను ఆవిష్కరించే వేదికగా ఉపయోగించుకున్నారు. సైన్స్, మాథ్స్, పర్యావరణం, వ్యవసాయం, టెక్నాలజీ, ఇన్నోవేషన్ వంటి విభాగాల్లో సుమారు 550కి పైగా మోడళ్లు, ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్‌లు, రోబోటిక్ మోడల్స్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ టెక్నిక్స్, ఎనర్జీ కన్జర్వేషన్ ప్రాజెక్టులతో పాటు అవార్డు పొందిన ప్రాజెక్టులు సరికొత్త ఆలోచనలతో ఆకట్టుకున్నాయి. ప్రాజెక్టులను చూసేందుకు వచ్చిన వేలాది విద్యార్థులతో సైన్స్ ఎగ్జిబిషన్, స్కూల్ ఆవరణ మొత్తం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులతో కిక్కిరిసిపోయింది. మోడళ్లను ఎలా రూపొందించారో, వాటి వెనుకున్న సైన్స్‌ను ఏకగళంగా వివరించిన విద్యార్థులు ఇతరులకు ప్రేరణగా నిలిచారు. ఈ సందర్భంగా సందర్శనకు వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. శానిటేషన్, తాగునీటి సౌకర్యం, భద్రత వంటి అంశాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. భవిష్యత్తు శాస్త్రవేత్తలు, పరిశోధకులను తయారుచేసే ఇలాంటి వేదికలు విద్యార్థుల కెరీర్ నిర్మాణానికి బాటలు వేస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు.

# ఈ విటమిన్లను రోజూ తీసుకోవాల్సిన అవసరం లేదు..

## వారంలో రెండు సార్లు చాలు..




మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో పోషకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. పోషకాల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో విటమిన్లు కూడా ఒకటి. విటమిన్లు ఎ, బి కాంప్లెక్స్, సి, డి, ఇ, కె ఇలా అనేక రకాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే రోజూ అన్ని రకాల విటమిన్లను మనం శరీరానికి అందేలా చూసుకోవాలి. అయితే విటమిన్లలో రెండు రకాలు ఉంటాయి. కొన్ని నీటిలో కరుగుతాయి.


కొన్ని కొవ్వుల్లో కరుగుతాయి. నీటిలో కరిగే విటమిన్లను మన శరీరం నిల్వ ఉంచుకోదు. అధికంగా ఉంటే బయటకు పంపిస్తుంది. కనుక ఇలాంటి విటమిన్లను మనం రోజూ తీసుకోవాలి. అదే కొవ్వులో కరిగే విటమిన్లను అయితే శరీరం నిల్వ ఉంచుకుంటుంది. కనుక ఈ విటమిన్లను రోజూ తీసుకోవాల్సిన అవసరం లేదు. విటమిన్లు బి, సిలు నీటిలో కరుగుతాయి. కనుక వీటిని రోజూ తీసుకోవాలి. విటమిన్లు ఎ, డి, ఇ, కె లు కొవ్వులో కరుగుతాయి. కనుక వీటిని వారంలో 2 లేదా 3 సార్లు తీసుకుంటే సరిపోతుంది.

ఇవి కొవ్వులో కరుగుతాయి..: విటమిన్లు ఎ, డి, ఇ, కె లు కొవ్వులో కరుగుతాయి.మనం తినే ఆహారాల్లో ఉండేఈ విటమిన్లు మన శరీరంలో నిల్వ ఉండే కొవ్వులో కరుగుతాయి. అప్పుడు మన శరీరంలోని కొవ్వు వినియోగం అవుతుంది. అనంతరం ఆ విటమిన్లను శరీరం శోషించుకుని నిల్వ చేస్తుంది. దీంతో విటమిన్లు ఎ,డి,ఇ, కెలు మనకు లభిస్తాయి. వీటిని శరీరం శోషించుకున్న తరువాత లివర్ లేదా కొవ్వు కణజాలంలో నిల్వ ఉంచుతుంది. అవసరం అయినప్పుడు ఉపయోగించుకుంటుంది. కనుక విటమిన్లు ఎ, డి, ఇ, కె లను వారంలో రెండు సార్లు లభించేలా చూసుకుంటే సరిపోతుంది. కొవ్వులో కరిగే ఈ విటమిన్ల వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. విటమిన్ ఎ కంటిచూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

అనేక ఉపయోగాలు..: విటమిన్ డి వల్ల రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. విటమిన్ ఇ వల్ల పురుషుల్లో నపుంసకత్వ సమస్య తగ్గుతుంది. శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. విటమిన్ కె వల్ల గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీని వల్ల తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. అలాగే విటమిన్ కె ఎముకల నిర్మాణానికి, దృఢత్వానికి సహాయం చేస్తుంది. కనుక కొవ్వులో కరిగే ఈ విటమిన్లను మనం వారంలో రెండు సార్లు లభించేలా చూసుకుంటే సరిపోతుంది. ఇక ఈ విటమిన్లు కొవ్వులో కరుగుతాయి కనుక మన శరీరంలో కొవ్వు కూడా ఉండాల్సిందే. కొందరు అసలు కొవ్వు ఉండొద్దని భావిస్తారు. కానీ అది సరికాదు. ఎందుకంటే ఆయా విటమిన్లు కరిగేందుకు, పలు రకాల జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు కొవ్వు అవసరం అవుతుంది. కనుక శరీరంలో పరిమిత మోతాదులో కొవ్వు తప్పనిసరిగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.


ఈ ఆహారాలను తినాలి..: విటమిన్లు ఎ, డి, ఇ, కెలను పొందడం కోసం మనం భిన్న రకాల ఆహారాలను తినాల్సి ఉంటుంది. బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు, చేపలు, పాలు, కోడిగుడ్లు, చికెన్, మటన్, రొయ్యలు, పాలకూర, గుమ్మడికాయలు, యాపిల్స్, క్యారెట్లు, చీజ్, టమాటాలు, వెన్న, నెయ్యి, పుట్టగొడుగులు, మటన్ లివర్, మొలకలు, సోయా బీన్స్ వంటి ఆహారాలను తరచూ తీసుకుంటుంటే ఆయా విటమిన్లు అన్నింటినీ పొందవచ్చు. అయితే రోజూ ఉదయం శరీరానికి సూర్య రశ్మి తగిలేలా కనీసం 20 నిమిషాల పాటు ఎండలో ఉంటే మనకు కావల్సినంత విటమిన్ డి లభిస్తుంది. దీని వల్ల చర్మం కింది పొరల్లో ఉండే కొవ్వులో విటమిన్ డి తయారవుతుంది. ఇలా ఆయా విటమిన్లను తరచూ పొందడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు.

# స్వల్పంగా తగ్గిన బంగారం,వెండి ధరలు



న్యూఢిల్లీ, : అమెరికా కరెన్సీ డాలర్ బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. భారత్‌లో కూడా బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతున్నా కూడా రేట్స్‌లో కోత పడింది. దేశంలో ఉదయం సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,25,120. నిన్నటి ధరతో పోలిస్తే రూ.463 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.650 మేర తగ్గి రూ.1,14,690కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా తగ్గుదల కనిపించింది. సోమవారం నాటి ధరతో పోలిస్తే ప్రస్తుతం వెండి రేటు రూ. వెయ్యి మేర తగ్గి రూ.1,62,900కు చేరింది. డాలర్ బలపడటంతో బంగారానికి డిమాండ్ కాస్త తగ్గిందని నిపుణులు చెబుతున్నారు. డాలర్ సూచీ ప్రస్తుతం 100 మార్కుకు పైనే కదలాడుతోంది. గత ఆరు నెలల్లో ఇదే అత్యధికం. దీంతో ఇన్వెస్టర్లకు కమోడిటీ మార్కెట్‌పై ఆసక్తి తగ్గింది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరగనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశాలపైనే అందరి దృష్టి నెలకొంది. ఈసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం 70 శాతంగా ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే జరిగితే సురక్షిత పెట్టుబడి సాధనమైన పసిడికి మళ్లీ డిమాండ్ పెరిగి ధరలకు రెక్కలొచ్చే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పార్కిన్సన్స్ వ్యాధికి అసలు కారణమిదే..



**- ఆస్ట్రేలియా పరిశోధనలో కీలక విషయాల వెల్లడి**
**- మెదడులోని రక్తనాళాల్లో మార్పులే వ్యాధి తీవ్రతకు కారణం**
**- ప్రోటీన్ల కంటే రక్తనాళాల పాత్రే ఎక్కువని గుర్తింపు**
**- ఈ ఆవిష్కరణతో కొత్త చికిత్సలకు మార్గం సుగమం**

పార్కిన్సన్స్ వ్యాధిపై ఇప్పటివరకు ఉన్న అవగాహనను మార్చేసే కీలక ఆవిష్కరణను ఆస్ట్రేలియా పరిశోధకులు కనుగొన్నారు. ఈ వ్యాధి కారణంగా మెదడులోని రక్తనాళాల్లో తీవ్రమైన మార్పులు సంభవిస్తాయని, ఇదే వ్యాధి ముదరడానికి ప్రధాన కారణమని వారు తేల్చారు. ఈ పరిశోధన భవిష్యత్తులో పార్కిన్సన్స్‌కు కొత్త చికిత్సా మార్గాలను అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటివరకు పార్కిన్సన్స్‌కు మెదడులో ఆల్ఫా-సిన్యూక్లిన్ అనే ప్రోటీన్ పేరుకుపోవడమే కారణమని భావించేవారు. అయితే, ఆస్ట్రేలియాలోని న్యూరోసైన్స్ రీసెర్చ్ ఆస్ట్రేలియా సంస్థ తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, ప్రోటీన్ల కంటే మెదడులోని రక్తనాళాల్లో చోటుచేసుకునే మార్పులే వ్యాధి తీవ్రతలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తేలింది. "సంప్రదాయకంగా పరిశోధకులు ప్రోటీన్లు, నరాల కణాల నష్టంపైనే దృష్టి పెట్టారు. కానీ, మేము మెదడులోని రక్తనాళాల వ్యవస్థపై దాని ప్రభావాన్ని చూపించగలిగాం" అని పరిశోధనలో కీలకపాత్ర పోషించిన డెర్యా డిక్ తెలిపారు. తమ అధ్యయనంలో మెదడులోని కొన్ని ప్రాంతాల్లో రక్తనాళాలు బలహీనపడటాన్ని, ముఖ్యంగా పనికిరాని రక్త కేశనాళికల అవశేషాలు (స్ట్రింగ్ వెస్సెల్స్) పెరగడాన్ని గుర్తించినట్లు డెర్యా వివరించారు. దీనివల్ల మెదడులో రక్త ప్రసరణ, బ్లడ్-బ్రెయిన్ బ్యారియర్ పనితీరులో కూడా మార్పులు వస్తున్నాయని కనుగొన్నారు.


# ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకిగా క్రిమిలేయర్ !

ఎస్సీలలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలని ఇటీవల పదవీ విరమణ పొందేముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన సూచన సమాజానికి ఓ హెచ్చరిక లాంటిది. రాజకీ య పార్టీలు దీనిపై చర్చించాలి. పార్లమెంట్ దీనిపై చర్చించాలి. ఎందుకంటే సామాజికంగా ఎస్సీలు అంతా అభ్యున్నతి చెందాలంటే ఇది అత్యావశ్యకం. అప్పుడే ఎస్సీలంతా ఉన్నతంగా ఎదుగుతారు. లేకుంటే రిజర్వేషన్లు ఎన్నేళ్లు పెట్టినా కొందరే తన్నుకుపోతారు. ఇది అమలు కాకపోవడం వల్ల కేవలం కొందరే రిజర్వేషన్ల లబ్దిని పొందుతున్నారు. దీంతో గత 75 ఏళ్లుగా కొందరే ఉద్యోగ, రాజకీ య లబ్ది పొందుతూ వస్తున్నారు. వారి కుటుంబాలే సమాజాంలో వెలుగొందుతున్నాయి. పదవీ విరమణ పొందిన జస్టిస్ గవాయ్ దీనిని గట్టిగా సూచించి ఉంటే బాగుండేది. కేంద్రం కూడా ఎందుకో ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. నిజానికి రిజర్వేషన్లను కొంతకాలం వరకే అమలు చేయాలి. ఒక కుటుంబం రిజర్వేషన్ల పొందిన తరవాత వారు ఉన్నతస్థానం చేరుకున్నాక వారిని క్రిమిలే యర్‌గా గుర్తించి, వారిని దూరం పెట్టాలి. ఉద్యోగాల్లో అయినా రాజకీయాల్లో అయినా ఇది చేసితీరాలి. ఇది లేకపోవడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన వారు వారసత్వం గా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూ ల్డ్ జాతులు, తెగలవారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించ వలసి వుంది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగుదలకు ఉపకరించాయి. హోదాలు, జీతభత్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకాశాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశిరచిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాలను, సమాజాన్ని గందరగోళంలోకి నెట్టే తప్పుడు వాదనలను, భయాలను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగించవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగకూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగటానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబద్ధీకరించాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్యతలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించడానికి ఇప్పుడు సంపన్న శ్రేణిలో చేరిన వారు ప్రగతిశీల దృక్పథంతో క్రీమిలేయర్ అమలును స్వాగతించాలి. అగ్రకులాల వారిని విమర్శిస్తున్న వారు ఈ క్రిమిలేయర్ గురించి మాట్లాడడం లేదు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం రావాలి. వారే రిజర్వేషన్ను క్రమబద్ధీకరించే విషయంలో పోరాడాలి. అప్పుడే అస్సు రిజర్వేషన్లు పొందని వారికి న్యాయం జరగగలదు. ఉదాహరణకు ఓకుటుంబం తరాలుగా రిజర్వేషన్లను అనుభవిస్తోంది. వారు ఉన్నత స్థానానికి ఎదిగారు. పారిశ్రామిక వేత్తులుగా రాణిస్తున్నారు. ఇలా అనేకులు ముందు ఉన్నారు. కేవలం వీరిని ఉదాహరణగా చూపడం తప్ప వీరిగురించి వేరే ఉద్దేశ్యంతో కాదు.

పన్న శ్రేణిఅంటే క్రీమిలేయర్ విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టడం అత్యంతావశ్యకం. జస్టిస్ గవాయ్ చేసిన సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ కావాలి. ఎస్సీల్లో ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమించినట్లుగానే క్రిమిలేయర్ కోసం కూడా దళితులే ఉద్యమించాలి. ఈ డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్దిపొందిన ఎస్సీలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఇది సరికాదు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు దీనిపై చర్చించాలి. ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహరిం చడం సరికాదు. ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పుడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచించడం అన్యాయం అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇక్కడ ఎస్సీలది సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య. రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాల్సిన తరుణంలో కొందరే అనుభవించడం సరికాదు. ఎస్సీల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు పొంది ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా మిగతా వారు వేదనకు గురవుతున్నారు. ఇదో రకంగా ఎస్సీల్లో దొరతనానికి పరాకష్టగా చూడాలి. ఎస్సీలో కొందరు పెద్ద దొరలు తయారవుతున్నారు. రిజర్వేషన్ల ఫలాలతో ఎదిగిన ఈ వర్గాల్లో చాలామంది అభివృద్ధి చెందిన ఇతర కులాలతో అంటకాగుతూ, తమ వర్గాలను విస్మరిస్తున్నారు. ఈ కారణంగా 90శాతం మిగతా ఎస్సీల్లో ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేకపోతున్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్దిపొందిన వారే మళ్లీ మళ్లీ అవకాశాలు అందుకుంటూ తమ వారికి అడ్డుగా మారుతున్నారు. డబ్బు సంపాదనలో ముందున్న కొందరు తమ వర్గంలోని మిగతావారిని పైకి తీసుకుని రాలేకపోతున్నారు. సంపన్నశ్రేణిని గుర్తించి సరిచేయడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం చూపగలం. అలాగే రిజర్వేషన్లు ఎల్లకాలం అనుభవించే హక్కునుంచి వీరిని దూరం చేయాల్సిందు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుస్తూ రిజర్వేషన్ల దగ్గరికి వచ్చినపుడు ఒక ఐఏఎస్ అధికారి సంతతిని,ఒక పేద వ్యవసాయ కూలీ సంతతిని సమానంగా చూడరాదని అన్నారు. ఇది వాస్తవం. నిజానికి రిజర్వేషన్ల నిచ్చెనలు ఎక్కినఎందరో మిగతా ఎస్సీల అభ్యున్నతికి పాటుపడుతున్న దాఖలాలు లేవు. ఒక కుటుంబానికి ఒకటి రెండుసార్లే రిజర్వేషన్లు అమలు కావాలి. అప్పుడే ఎస్సీలు సామాజికంగా ఎదుగగలరు.

## మృతుని కుటుంబానికి రు. 50 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలి

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికుల నిరసనకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లా డుతూ, పారిశుద్ధ్య కార్మికుడు బొల్లి రాజయ్య పని సమయంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని, పని ఒత్తిడి కారణమని కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు అత్యంత గంభీరమని పేర్కొ న్నారు. మృతుని కుటుంబానికి రు.50 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడంతో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ బాధ్యత తీసుకొని కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేరనిచో పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతామని హెచ్చరించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ కార్మికులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇందిరమ్మ/డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, అలాగే సేఫ్టీ కిట్లు, శానిటైజింగ్ సామగ్రి, యూనిఫామ్‌లు సకాలంలో అందించాలని, వేతనాలు పెండింగ్ కాకుండా విడుదల చేయాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు అనంతుల సంపత్, ఇనుగాల ప్రణీత్, గట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు.



# సూరయ్యపల్లిలో రైతునేస్తం నిర్వహించిన వ్యవసాయ అధికారులు






**మంథని,తెలంగాణ దిశ :**మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని రైతు వేదిక లో ంైతు నేస్తం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా గురించి అందరికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సాగు పరిస్థితులకు అనుగుణంగా భారత ప్రభుత్వం నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా నాణ్యమైన విత్తనాలు మరియు నర్సరీ మొక్కలు యొక్క నాణ్యతను సరైన విధంగా నియంత్రించాలని ఉద్దేశంతో ముఖ్యంగా రైతులకి నాణ్యమైన విత్తనాలను పెద్ద ఎత్తున అందించాలనే కారణలతో నాణ్యత లోపం, నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టాలని, విత్తనాల దిగుమతిని కూడా సరళీకరించడానికి రైతు హక్కులని పూర్తిగా పరిరక్షించాలనే ఉదేశ్యంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ ప్రత్తిపాదిత చట్టంలో మొత్తం పది అధ్యాయాలు మరియు 48 విభాగాలు ఉన్నాయన్నారు. ప్రతి రకం యొక్క విత్తనం మార్కెటింగ్ మరియు రైతులకు అమ్మే ముందు తప్పనిసరిగా నమోదు చేయాలని,దీనికై జాతీయస్థాయిలో ఒక జాతీయ విత్తన నమోదు రిజిస్టర్ ను ఏర్పాటు చేసి ప్రతి ఆరు నెలల నుంచి సంవత్సరంలోపు నమోదు కాబడిన రకాల జాబితా సమాచారాన్ని రైతులకు అందుబాటులో తీసుకోని రావడం జరుగుతుందన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చే సమయానికి అప్పటికే సాగులో ఉన్న రకాల విత్తనాలు ఒకవేళ నమోదు కాకపోతే ఒక ఆరు నెలల సమయం ఇచ్చి ఆ రకాలు యొక్క పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోవడానికి పొందు పర్చాలన్నారు. ఏదైనా విత్తన సంస్థ ఒక రకం యొక్క విత్తనాలను ఉత్పత్తి చేసి మార్కెట్లో అమ్మదలిచినప్పుడు ఆ రకం యొక్క విత్తనాల సమాచారాన్ని జాతీయ రిజిస్టర్లలో నమోదు కాబడాలి. లేనిచో ఆ విత్తనము అమ్మడానికిహొఅర్హతహొఉండదన్నారు. భారత ప్రభుత్వంచే నోటిపై కాబడిన రకాల విత్తనాలకు ఎలాంటి నమోదు ప్రక్రియ అవసరం లేదన్నారు. ఏదైనా రకం యొక్క విత్తనాలని నమోదు చేసుకోదల్చినప్పుడు ఆ రకం యొక్క విత్తనాల్ని ముందుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన స్థానాల్లో పరీక్షించబడి ఆ రకం యొక్క గుణగణాలు, దిగుబడి సామర్థ్యం పై తగు సమాచారము తీసుకొని నమోదు ఉప కమిటీకి ఈ సమాచారాన్ని ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఒక రకం యొక్క విత్తనాలని అమ్మే ముందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఆ విత్తనాలు నిబంధనలకు అనుగుణంగా భారత విత్తన ధ్రువీకరణ గుణగణాలు కలిగి ఉండి,విత్తన సంచి పై పూర్తి సమాచారం విత్తనం యొక్క పుట్టుక గురించి కనిపెట్టగలిగే క్యూఆర్ కోడ్ ద్వారా పొందుపరచాలన్నారు. ఈ చట్టంలో ఒక విత్తన సంస్థ ద్వారా ఉత్పత్తి చేయబడ్డ విత్తనాల యొక్క సమాచారాన్ని పూర్తిగా ఉంచకపోవడం, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని తెలిపారు. తప్పుడు బ్రాండ్ పెట్టి నాసిరకం విత్తనాలు అధిక ధరలకి అమ్మడము ట్రేసబులిటీపై సమాచారం ఇవ్వకపోవడం వంటి పరిస్థితుల్లో 10 లక్షల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. నకిలీ విత్తనాలు, విత్తన రకాలను నమోదు చేయకుండా విత్తనాలు మార్కెట్ చేసినప్పుడు 10 నుండి 20 లక్షల రూపాయలు జరిమానా మరియు మూడేళ్ల జైలు శిక్ష లేదా రెండు విధించబడేలా ఈ చట్టంలో నిబంధనలు పొందుపరచడంహొజరిగిందని తుమ్మల నాగేశ్వరరావు వివరించారు . ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ , ఎఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశి భూషణ్ కాచే ,మాజీ ఏఎంసీ చైర్మన్ అజీమ్ ఖాన్, పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముసుకుల సురేందర్ రెడ్డి ,మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు అంజనీ మిశ్రా, దాసరి నవ్య, మంథని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకంగా.. ఎకరం రూ. 137.25 కోట్లు




హైదరాబాద్: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా ఉందని నిరూపిస్తూ.. కోకాపేట నియోపోలిస్ భూముల వేలంలో రికార్డు ధరలు పలికాయి. హెచ్ఎండీఏ నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలికింది. ఔటర్ రింగ్ రోడ్డు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటం, అత్యాధునిక మౌలిక వసతులు, ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునే స్వేచ్ఛ వంటి కారణాల వల్ల ఈ ధరలు పెరిగాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా దూసుకుపోతుందో చెప్పడానికి కోకాపేట నియోపోలిస్ లేఅవుట్‌లో జరిగిన తాజా భూముల వేలం ఒక చక్కని ఉదాహరణ. ఇటీవలి కాలంలో భూముల ధరలు రికార్డు స్థాయిని దాటి.. అంచనాలకు అందని విధంగా అమ్ముడుపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలకడం రియల్ ఎస్టేట్ రంగం బలాన్ని సూచిస్తోంది. సాధారణంగా భూముల ధరలను పెంచే అంశాల్లో.. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సదుపాయాలు మెరుగ్గా ఉండటం.. ప్రముఖ ఐటీ కేంద్రాలు, ఆర్థిక జిల్లాలు (ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) , పారిశ్రామిక ప్రాంతాలకు దగ్గరగా ఉండటం.. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విధానాలు ఉన్నాయి. ఈ మూడు అంశాలు హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో బలంగా ఉన్నాయి. ముఖ్యంగా రాయదుర్గం, కోకాపేట వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లకు దగ్గరగా ఉండటం వల్ల భూముల విలువ ఊహించని విధంగా పెరుగుతోంది. ఇటీవల రాయదుర్గంలో జరిగిన మరో వేలంలో ఎకరం భూమి కనీస ధర రూ. 101 కోట్లుగా నిర్ణయిస్తే.. వేలంలో అది రూ. 177 కోట్లు పలికింది. ఈ పరిస్థితి రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భూముల కోసం సంస్థలు ఎంత పోటీ పడుతున్నాయో స్పష్టం చేస్తోంది. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్ ప్రాంతంలో భూములు రికార్డు ధర పలకడానికి బలమైన కారణాలు ఉన్నాయి. వాటిలో.. గ్లోబల్ స్టాండర్డ్స్ ఒకటి. హెచ్ఎండీఏ ఈ లేఅవుట్‌ను సుమారు రూ. 300 కోట్ల వ్యయంతో అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేసింది. 45 మీటర్ల వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యాలు, ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్‌లు వంటి అత్యాధునిక మౌలిక వసతులను కల్పించారు. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి ఆకాశమే హద్దుగా భవనాలను నిర్మించుకోవడానికి అనుమతులు ఇస్తున్నారు. దీనివల్ల బహుళ అంతస్తుల వాణిజ్య భవనాలు, నివాస సముదాయాలు నిర్మించేందుకు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతాయి. కోకాపేట ప్రాంతం ఒకవైపు 'ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)'కు కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో నగరం చుట్టూ ఎక్కడికైనా త్వరగా చేరుకోవచ్చు. మరోవైపు రాయదుర్గం ఐటీ కంపెనీలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు చాలా దగ్గరగా ఉంది. మరో అంశం.. విమానాశ్రయానికి అనుసంధానం. అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం 20 నిమిషాల్లో చేరుకునే సౌకర్యం ఉండటం వలన.. దేశ విదేశీ బడా కంపెనీలు తమ కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నాయి. ఈ అన్ని కారణాల వల్ల కోకాపేట నియోపోలిస్ ప్లాట్‌లకు రికార్డు ధరలు పలికాయి. సర్వే నంబర్ 18 లోని 5.31 ఎకరాల భూమికి ఎకరానికి రూ. 137.25 కోట్ల ధర పలికింది.

# మిల్లెట్ ఉత్పత్తిల వినియోగంతో ఆరోగ్యం



**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** మిల్లెట్ ఉత్పత్తుల వినియోగం వల్ల ఆరోగ్యంతో పాటు మహిళ సంఘాలకు ఆర్థికంగా బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలకు మిల్లెట్ ఆహార పదార్థాల విక్రయాల కోసం ఐడిఓసి కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసిన స్టాల్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిల్లెట్ ఆహార పదార్థాల వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మిల్లెట్ ఉత్పత్తుల విక్రయాలను విస్తృతం చేసి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. ప్రజల్లో మిల్లెట్ ఆహారాల వినియోగం పెరిగేలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మిల్లెట్ ఆహార ఉత్పత్తులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు నిరంతరం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహణ సంగ సభ్యులు రజిత తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌కు మాస్కో బంపరాఫర్



న్యూఢిల్లీ, ,: ఇండియాకు ముడి చమురు ఎగుమతి చేస్తున్న రష్యా కంపెనీల మీద అమెరికా.. తన అక్కసు వెళ్లగక్కడమే కాక ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అమెరికా చర్యల వల్ల ఇండియాకు ముడి చమురు దిగుమతులు భారీగా తగ్గుతాయనే ఆందోళన వ్యక్తం అవుతోన్న నేపథ్యంలో.. మాస్కో ఇండియాకు బంపరాఫర్ ప్రకటించింది. ముడి చమురు దిగుమతుల మీద రెండేళ్లలో ఎన్నడు లేనంత రీతిలో భారీ స్థాయిలో డిస్కౌంట్ ప్రకటించింది. బ్యారెల్ మీద 7 డాలర్ల డిస్కౌంట్ ప్రకటిస్తూ రష్యా నిర్ణయం తీసుకుంది.

భారత్ రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకుంటున్న సంగతి తెలిసిందే. దీనిపై అక్కసు వెళ్లగక్కుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కొద్ది రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు. రష్యా చమురు కంపెనీలపైన రాస్‌నెఫ్ట్, లుకోయిల్ సంస్థలతో పాటు వాటి అనుబంధ కంపెనీలపై డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సంస్థలతో భాగస్వామ్యం కలిగిన కంపెనీలపై తీవ్ర ప్రభావం పడనుంది. అలానే సమీప భవిష్యత్తులో భారత్‌కు ముడి చ దిగుమతులు మరింత పడిపోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ఆంక్షల నేపథ్యంలో రష్యా భారత్‌కు బంపరాఫర్ ప్రకటించిది. రెండేళ్లలో ఎన్నడు లేనంత తక్కువ ధరలకే.. ఇండియాకు ముడి చమురును అందించేందుకు మాస్కో రెడి అయ్యిందిఈక్రమంలో రష్యా కీలక ప్రకటన చేసింది. ఇండియా రిఫైనర్లకు యూరల్స్ ధర డెలివరీ ప్రాతిపదికన.. డేటెడ్ బ్రెంట్‌తో పోలిస్తే.. బ్యారెల్ మీద సుమారు 7 డాలర్లు వరకు తగ్గింపు ప్రకటించింది. అయితే ఈ ఆఫర్ ఇప్పటి నుంచి వర్తించదు. డిసెంబరులో లోడ్ చేసి.. 2026, జనవరిలో ఇండియాకు చేరే కార్గోల మీద ఈ డిస్కౌంట్ ఆఫర్ వర్తించనుంది. అమెరికా ఆంక్షలు విధించడానికి ముందు యురల్స్.. ఒక్క బ్యారెల్ మీద సుమారు మూడు డాలర్ల వరకు డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చింది. ఇప్పుడు దీన్ని ఏడు డాలర్లకు పెంచడం మరింత శుభపరిణామం అంటున్నారు. రోస్‌నెఫ్ట్, లుకోయిల్ సంస్థలపై అమెరికా విధించిన ఆంక్షలు అమలులోకి రావడంతో.. భారత రిఫైనర్లు రష్యన్ సంస్థల వద్ద నుంచి చమురు ఆర్డర్లను భారీగా తగ్గించాయి. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి తర్వాత నుంచి ఇండియా.. మాస్కో నుంచి చౌకైన చమురును విస్తృతంగా దిగుమతి చేసుకుంది. కానీ అమెరికా ఆంక్షల కారణంగా ఇప్పుడు దిగుమతి నిలిపి వేసింది. రోస్‌నెఫ్ట్, లుకోయిల్ సంస్థల మీద మాత్రమే కాక గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సుర్గుట్‌నెఫ్టెగాస్ కంపెనీల మీద అమెరికా ఆంక్షలు విధించింది. ఈక్రమంలో ఇండియా రిఫైనర్లు.. ప్రస్తుతం రష్యా వద్ద నుంచి కాక.. మధ్యప్రాచ్యం సహా ఇతర ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ముడి చమురును కొనుగోలు చేస్తున్నాయి. రష్యా చమురు ధరల మీద భారీ స్థాయిలో డిస్కౌంట్ ప్రకటించడం వల్ల భారత్‌కు తాత్కాలికంగా లాభం కలిగించవచ్చు. కానీ రష్యా కంపెనీల మీద అమెరికా ఆంక్షల కారణంగా సరఫరా స్థిరత్వం అనిశ్చితంగా మారింది. రిఫైనర్లు తక్కువ ధరల వల్ల రష్యన్ చమురును కొనుగోలు చేయడానికి రెడీ అవుతున్నప్పటికీ.. దీర్ఘకాలంలో.. అమెరికా ఆంక్షలు దీన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కనుక ఈ డిస్కౌంట్ ఆఫర్ వల్ల ఇండియాకు పెద్దగా లాభం ఉండబోదని అభిప్రాయపడుతున్నారు.

# జనవరి, ఫిబ్రవరిలో పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు..!

**కాజీపేట,తెలంగాణ దిశ :** రైల్వేశాఖ సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే జంక్షన్ బలార్షా సెక్షన్లో వచ్చే ఏడాది (2026) జనవరి, ఫిబ్రవరి రెండు నెలలలో 22న రోజుల పాటు అన్ని ప్రయాణికుల రైళ్లను రద్దు, దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సెక్షన్‌లోని మందమర్రి రైల్వేస్టేషన్లో జరగను న్న మూడో లైన్ నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా జనవరి 24 నుంచి ఫిబ్రవరి 14 వరకు 22 రోజులపాటు కాజీపేట రైల్వే జంక్షన్ బలార్షా సెక్షన్ లో ప్రతిరోజు, రెండు మూడు రోజులకు ఒకసారి నడిచే (వారాంతరపు) పలు ప్రయాణికుల రైళ్ల రాకపోకలను రద్దు చేయనున్నారు. సుదూర ప్రాంతాలైన తిరువనంతపురం, కన్యాకుమారి, బెంగళూరు, యశ్వంత పూర్, హుబ్లీ, చెన్నై, కలకత్తా, ముంబై, న్యూఢిల్లీ, జమ్ముతావి, బిలాస్‌పూర్, వారణాసి, దానాపూర్ తదితర ముఖ్య రైల్వే కేంద్రాల నుంచి నడిచే పలు రైళ్లను కాజీపేట, సికింద్రాబాద్, నిజాంబాద్, అకోలా, ఇటార్సీ,



నాగపూర్ తదితర రైల్వే స్టేషన్ల మీదుగా దారి మళ్ళించి నడపనున్నారు. ఈసెక్షన్ మీదుగా ఈ తేదీలలో రైల్వే శాఖ రద్దు పరిచిన, దారి మళ్లించిన పలు రైళ్ల వివరాలు, విషయంను ప్రయాణికులు గమనించాలని రైల్వే అధికారులు కోరారు.


# గ్రహాంతర వాసుల గుట్టు విప్పే భారీ టెలిస్కోప్

- భారత దేశ భాగస్వామ్యంతో జపాన్ నిర్మాణం
- 30 మీటర్ల ప్రైమరీ మిర్రర్ సహా మొత్తం 500 ల మిర్రర్లతో ఏర్పాటు
- విశ్వ రహస్యాలపై పరిశోధనలో సరికొత్త ముందడుగు

ఢిల్లీ,: సువిశాల విశ్వంలో మనకు తెలియని వింతలు,విశేషాలు ఎన్నో ఉన్నాయని, సౌర కుటుంబం ఆవల జీవం ఉనికి ఉండే అవకాశం ఉందని ఖగోళ శాస్త్రవేత్తల అభిప్రాయం. విశ్వంలోని ఈ రహస్యాల గుట్టు విప్పేందుకు నిరంతరం పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు టెక్నాలజీని జోడిస్తూ శోధన చేస్తూనే ఉన్నారు. గ్రహాంతర వాసుల ఉనికిని గుర్తించేందుకు జరుగుతున్న పరిశోధనల్లో జపాన్ తాజాగా సరికొత్త టెలిస్కోప్ నిర్మాణం తలపెట్టింది. థర్టీ మీటర్ టెలిస్కోప్ (టీఎంటీ) పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో భారత దేశానికీ భాగస్వామ్యం ఉంది. ప్రపంచంలోనే అత్యంత భారీ టెలిస్కోప్ ల సరసన చోటు సంపాదించుకునేలా నిర్మించాలని ప్రయత్నిస్తోంది. ఈ టెలిస్కోప్ తో గ్రహాంతరవాసులు ఉన్నారా అనే ప్రశ్నకు సమాధానం కనుగొనేందుకు ఇరు దేశాలు పరిశోధనలు ప్రారంభించాయి.

40 ఏళ్ల క్రితం అంతరిక్షంలోకి రేడియో సిగ్నల్స్..: జపాన్ ఖగోళ శాస్త్రవేత్తలు 40 సంవత్సరాల క్రితం అంతరిక్షంలోకి రేడియో సిగ్నల్స్ పంపించారు. వాటికి ప్రతిస్పందనను గుర్తించేందుకు తాజాగా ఈ టెలిస్కోప్ తో ప్రయత్నిస్తున్నారు. జపాన్‌లోని హ్యోగో యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త షిన్యా నరుసావా నేతృత్వంలోని బృందం గ్రహాంతరవాసుల నుంచి వచ్చే ప్రతిస్పందనను వినడానికి సిద్ధమవుతోంది. 1983 ఆగస్టు 15న ప్రొఫెసర్లు మసాకి మోరిమోటో, హిసాషి హిరబయాషిలు స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం యొక్క యాంటెన్నాను ఉపయోగించి భూమి చరిత్ర మరియు మానవ రూపం గురించి 13 చిత్రాలతో కూడిన రేడియో సిగ్నల్స్‌ను అంతరిక్షంలోకి పంపారు. ఆ సందేశం పంపిన నక్షత్ర వ్యవస్థకు సుమారు 40 సంవత్సరాలలో చేరుతుందని వారు అంచనా వేశారు.

థర్టీ మీటర్ టెలిస్కోప్ : ప్రపంచంలోని అత్యంత పెద్ద ఆప్టికల్ మరియు ఇన్‌ఫ్రారెడ్ టెలిస్కోప్‌లలో థర్టీ మీటర్ టెలిస్కోప్ ఒకటి. ఇది విశ్వం యొక్క లోతైన రహస్యాలను ఛేదించడానికి, సుదూర నక్షత్రాలు, గెలాక్సీలు మరియు ఎక్సోప్లానెట్‌లను అధ్యయనం చేయడానికి ఉద్దేశించి నిర్మిస్తున్నారు.



దీని ప్రైమరీ మిర్రర్ 30 మీటర్ల వ్యాసం కలిగి ఉంటుంది. ఇది 492 చిన్న, హెక్సాగోనల్ అద్దం భాగాలను కలిపి ఒకే ఉపరితలంగా పనిచేసేలా రూపొందించనున్నారు. ఈ టెలిస్కోప్ నిర్మాణానికి లడఖ్ లోని హాన్లే ప్రాంతం పరిశీలనలో ఉంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ లో భారత్, జపాన్ కీలక దేశాలు కాగా అమెరికా, కెనడా, చైనాలు కూడా ఇందులో పాలుపంచుకోనున్నాయి.

# స్నేహిత కార్యక్రమం విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది

## డాక్టర్ వెంకటరమణ డీఎంహెచ్ఓ

**జమ్మికుంట,తెలంగాణ దిశ :** జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం పేజ్ 2 కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓడాక్టర్ చందు,తో కలిసి హాజరయ్యారు ,ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం,అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి మరియు రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని, విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని, మంచి స్పర్శ మరియు చెడుస్పర్శ, పట్ల అవగాహన కలిగి ఉండాలని, మంచి స్నేహితులను కలిగి ఉండాలని, ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని చెప్పారు. ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం, బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు.




బాలికల భద్రతఅంటే కేవలం పోలీస్, ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం, సమాజం విద్యావ్యవస్థ, సమానంగా బాధ్యత వహించాలని, ఎవరైనా బాలికలను వేధించిన,అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిఅన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వరుణ, హేమలత, సిడిపిఓ సుగుణ, స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి, అపూర్వ, మహిళా కానిస్టేబుల్ సోనీ, ఏఎన్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## ఖానాపూర్ లో బోరు వేయించిన మంత్రి శ్రీధర్ బాబు

### -మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

**మంథని,తెలంగాణ దిశ :**మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో తె లంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ప్రజల సౌకర్యార్థం బోరు బావి ని యంత్రం ద్వారా వేయించారు. ప్రజల నీటి కష్టాలు తీర్చడానికి బోర్ వేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ లు దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, సేమంతుల ఓదెలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# సినిమా..

## రణరంగంగా మారిన నామినేషన్స్..



బిగ్ బాస్ తెలుగు 9లో ఈ వారం నామినేషన్స్ ఏకంగా హౌస్‌ను రణరంగంగా మార్చేశాయి. సోమవారం జరిగిన నామినేషన్స్‌లో రెండు రౌండ్ల విధానం పాటించడంతో సభ్యుల మధ్య ఘాటైన మాటల యుద్ధం, ఆరోపణలు, ఎదురు దాడులు చోటుచేసుకున్నాయి. మొదటి రౌండ్ నామినేషన్స్‌లో భరణికి 2 ఓట్లు, పవన్‌కు 2 ఓట్లు, సుమన్, తనూజ, కళ్యాణ్, సంజనలకు ఒక్కో ఓటు వచ్చాయి. పెద్దగా రచ్చ లేకుండానే మొదటి రౌండ్ ముగిసింది. రెండో రౌండ్లో మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

హౌస్ సభ్యులు మొదటి రౌండ్‌లో నామినేట్ చేయని ఇంకొకరిని నామినేట్ చేయాల్సి రావడంతో వాదనలు చెలరేగాయి. దివ్య "మంచిదే కానీ నోరు కంట్రోల్‌లో ఉండదు" అంటూ భరణి చేసిన వ్యాఖ్యలు ఆమెను ఆగ్రహానికి గురి చేశాయి. దివ్య వెంటనే కౌంటర్ ఇస్తూ..మీలా సాఫ్ట్‌గా డీల్ చేయను.

అవసరం వస్తే వాయిస్ రైజ్ చేస్తాను అని స్పష్టం చేసింది. ఇక తనూజ కెప్టెన్సీ విలువ గురించి వ్యంగ్యంగా వ్యాఖ్యానించిందని ఇమ్ము అసంతృప్తి వ్యక్తం చేశాడు.దీనికి తనూజ కూడా ఘాటుగానే స్పందిస్తూ..కరెక్ట్ పాయింట్ ఉంటేనే నామినేట్ చేయి. నీ ఇష్టం వచ్చినట్టు చేయకు అని తిప్పికొట్టింది. అనంతరం పవన్ ఇమ్మూ పేరును నామినేషన్స్‌లో వేయడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. రెబల్ టాస్క్‌లో ఇమ్మూ తన పేరును చెప్పిన విషయం ప్రస్తావిస్తూ పవన్ భావోద్వేగానికి లోనయ్యాడు.మధ్యలో కళ్యాణ్ రావడంతో హౌజ్ హీటెక్కింది. కళ్యాణ్ ఆరోపిస్తూ పవన్ తన గేమ్ తానే ఆడడంలేదు.. రీతూ కోసమే ఆడుతున్నాడు" అని కామెంట్ చేయడంతో రీతూ కూడా వాగ్వాదంలోకి దిగింది. ఇద్దరూ ఒకరిపై ఒకరు వేలు చూపించుకుంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ రచ్చమధ్య సంజన చేసిన ఒక వ్యాఖ్య హౌస్‌నుఒక్కసారిగా కుదిపేసింది.రీతూ రాత్రిళ్లు పవన్‌తో అంటుకు కూర్చుంటుంది అని వ్యాఖ్యానించడంతో రీతూ షాక్‌కు గురై కన్నీళ్లు పెట్టుకుంది. ఇమ్మాన్యుయేల్,తనూజ,ఇతరులు వెంటనే జోక్యం చేసుకుని సంజన పై సీరియస్ అయ్యారు. ఒకఆడపిల్ల గురించి అలా మాట్లాడకండి" అంటూ వారించారు.ఇక ఈ వారం నామినేషన్‌లో ఉన్నది ఎవరంటే.. దివ్య, పవన్, కళ్యాణ్, ఇమ్మాన్యుయేల్, సంజన, భరణి, సుమన్, తనూజ ఉన్నారు. ఈవారం హౌస్‌లో జరిగిన నామినేషన్ రచ్చ ప్రేక్షకులకు మంచి మసాలా అందించినట్టుగా చెప్పొచ్చు.


## భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే

## కొట్టిపడేసిన హీరో రామ్

రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు. రామ్, భాగ్య శ్రీ డేటింగ్‌లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్‌గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్.



## ట్రెండింగ్‌లో రెబల్ సాబ్ సాంగ్..




ప్రభాస్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా "ది రాజా సాబ్" పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది "కల్కి"తో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ ఈసారి ఎలాంటి మాస్ ఫైర్ చూపిస్తాడో అని అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23, 2025న విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా, ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335. లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100%ఖ% లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది. ఇది ప్రభాస్ క్రేజ్‌కి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పాట విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్‌కు భారీగా అభిమానులు హాజరై మాస్ సెలబ్రేషన్స్ చేశారు. థియేటర్ స్క్రీన్‌పై ప్రభాస్ మాస్ అవతారాన్ని చూడడం వారికి ప్రత్యేక అనుభూతినిచ్చింది. పాట విజువల్స్‌లో ప్రభాస్ ఎనర్జీ, స్టైల్, మాస్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. మొత్తానికి, తొలి పాట రికార్డులు సృష్టించకపోయినా, ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో "ది రాజా సాబ్"పై అంచనాలు మరింతగా పెరిగాయి. త్వరలో రానున్న ట్రైలర్, మిగతా పాటలు ఎలా ఉండబోతున్నాయి, సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా ఎంతటి మాస్ స్టార్మ్ సృష్టించబోతుందో అనే ఆసక్తి పెరుగుతోంది. ఇక రాజా సాబ్ తర్వాత ప్రభాస్ నుండి ఫౌజీ, సలార్ 2, కల్కి 2 చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.

## పెద్ది ఆలస్యానికి కారణం ఏంటి..?




ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నది ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్, ఆయన మ్యూజిక్ ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్ అని చెప్పడంలో సందేహమేలేదు. మేకర్స్ ఇప్పటికేఈ విషయాన్నిస్పష్టంగా తెలియజే శారు. మూవీ నుండి విడుదల కానున్న ఫస్ట్ సింగిల్‌పై కూడా భారీ అంచనాలున్నాయి. దసరా సందర్భంగా ఈ పాటను రిలీజ్ చేస్తారని ఊహాగానాలు వెల్లువెత్తాయి. కానీ పాట విడుదల కాలేదు. తాజా సమాచారం ప్రకారం, పెద్ది ఫస్ట్ సింగిల్ పూర్తిగా రెడీగా ఉన్నప్పటికీ, దానికి సంబంధించిన కొన్ని విజువల్స్‌ను షూట్ చేసి, లిరికల్ వీడియోలో యాడ్ చేసిన తరువాతే విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారట అందుకే పాట విడుదల చేయకుండా ఆ నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు సమాచారం.

ఈ పాట ఒక మంచి లవ్ ట్రాక్ అని, రెహమాన్ దాన్ని ఎంతో ఫ్రెష్‌గా కంపోజ్ చేశారని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి.ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తున్నదిగా ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా,

జగపతిబాబు, శివరాజ్‌కుమార్ లాంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అన్ని బలమైన అంశాలతో రూపొందుతున్న 'పెద్ది' సినిమా, 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతున్న ఈ సినిమా, రామ్ చరణ్‌కు మరొక బ్లాక్‌బస్టర్‌ను తెచ్చిపెడుతుందా అన్నది ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్' సినిమాతో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రేక్షకుల ముందుకు వచ్చి, ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయినప్పటికీ, ఇప్పుడు ఆయన పూర్తి స్థాయిలో తన కొత్త ప్రాజెక్ట్ 'పెద్ది'పై దృష్టి సారించారు. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా, పాన్ ఇండియా లెవ ల్లో రూపొందుతోంది.

విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో నడిచే స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంపై ప్రారంభం నుంచి భారీ అంచనాలున్నాయి. ఈ అంచనాలకు తగ్గట్లుగానే మేకర్స్ ప్రతీ చిన్న అప్‌డేట్‌ను ఎంతో కేర్‌ఫుల్‌గా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ అన్నీ ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను రాబట్టాయి. ఇక

## వారణాసి లెవల్లో ఎన్టీఆర్-నీల్ మూవీ ప్రమోషన్ ?

వారణాసి మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారాణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా, మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్టు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్' పేరు ఇంకా నిర్ధారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. 'డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతరం చూపించ బోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది.

ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో 'టైటిల్ రివీల్ ఈవెంట్' అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది. అదే మోడ్‌లో ఎన్టీఆర్ -నీల్ ప్రాజెక్ట్ కూడా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది.

## మినీ స్కర్ట్‌లో అషు గ్లామర్

టాలీవుడ్ గ్లామర్ వరల్డ్‌లో అడుగుపెట్టిన తర్వాత అషు రెడ్డి స్టైల్, స్వాగ్‌కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. బిగ్ బాస్ షోలో తన ఉత్సాహభరితమైన బాడీలాంగ్వేజ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి నెట్టింట తెగ దూసుకుపోతోంది. షేర్ చేసిన ఫోటోషూట్‌లో అషు రెడ్డి రెడ్ కలర్ ఫ్లోరల్ టాప్, బ్లాక్ మినీ స్కర్ట్‌లో స్టన్నింగ్‌గా మెరిసిపోయింది. ఈ లుక్‌లో ఆమె వేషధారణ మాత్రమే కాదు, హైహీల్స్,హెయిర్ ఫ్లిప్, ఎక్స్‌ప్రెషన్లు అన్నీ కలసి ఒక స్టైలిష్ స్టేట్మెంట్ లా మారాయి. "నా హీల్స్ నిన్ను ఎత్తుగా చేస్తాయని నాకు తెలుసు. అనే క్యాప్షన్‌తో ఆమె పోస్ట్‌కి యూత్ నుంచి రెస్పాన్స్ జెట్ స్పీడ్‌లో వచ్చింది. వేలల్లో లైకులు, ఆకట్టుకునే కామెంట్లతో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ చూస్తే క్లాస్‌కు గ్లామర్ ఎలా జోడించాలో అషుతో నేర్చుకోవాలి అంటున్నారు నెటిజన్స్. ఇక అషు కెరీర్ విషయానికొస్తే, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ బ్యూటీ, డబ్‌స్మాష్‌తో మొదలైన ప్రయాణం టీవీ నుంచి సినిమాల వరకు విస్తరించింది.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215